- aruhi group
www.mahaaprabha.com

# నమస్తే మహాప్రభ

ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ

తెలుగు దినపత్రిక

శుక్రవారం
19-06-2026

సంపుటి : 01 సంచిక : 88 పేజీలు : 08 వెల : ₹5/- తెలంగాణ , ఆంధ్రప్రదేశ్.

Published From RANGAREDDY TELANGANA.RNI NO : TGTEL/26/A0738 VOLUME 01 ISSUE 88 NAMASTEY MAHAAPRABHA



Mr. NAKKA RAJU
Chairman of Mahaaprabha

## వానాకాలం సాగుకు రైతులకు
# అండగా ప్రభుత్వం

### 30న రైతు భరోసా నిధులు విడుదల

- మధిర వేదికగా సీఎం రేవంత్ చేతుల మీదుగా అందచేత
- ఏడు రకాల సన్నాలకు బోనస్ ఇవ్వాలని నిర్ణయం
- ధన్యం కొనుగోళ్లలో కేంద్రం తీరుపై ఆగ్రహం
- కేబినేట్ భేటీలో పలు అంశాలపై చర్చ
- వివరాలు వెల్లడించిన మంత్రి ఉత్తమ్ కుమార్

హైదరాబాద్ జూన్ 18( మహా ప్రభ)
ఈనెల 30వ తేదీన రైతు భరోసా నిధులు విడుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. గురువారం సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశమైంది. ఈ సమావేశంలో ఈ మేరకు కేబినెట్ నిర్ణయం తీసుకుంది. వరుసగా తొమ్మిది రోజుల పాటు రైతుల ఖాతాల్లో ప్రభుత్వం ఈ నిధులను జమ చేయనుంది. 30న ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మధిరలో నిర్వహించే సభలో సీఎం రేవంత్ రెడ్డి ఈ నిధులను విడుదల చేయనున్నారు. రైతు భరోసా కింద రైతులకు ప్రభుత్వం ఏటా ఎకరానికి రూ. 12 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తోంది. ఈ పెట్టుబడి సాయాన్ని రెండు పంటల కాలాలకు ఖరీఫ్, రబీ -మిగతా 3 లో





## యూఏఈలో 15 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధం..!

- ఈ ఘనత సాధించిన తొలి అరబ్ దేశంగా రికార్డు
- సొంత అకౌంట్లు, కొన్ని ప్రత్యేక ఫీచర్లపై పూర్తి ఆంక్షలు
- చిన్నారుల డిజిటల్ భద్రతే లక్ష్యమన్న యూఏఈ ప్రభుత్వం
- నిబంధనల మార్పు కోసం సోషల్ మీడియా సంస్థలకు ఏడాది గడువు
- రోజుకు సగటున 3 గంటలు సోషల్ మీడియాలోనే.. సర్వేలో విస్తుపోయే నిజాలు
- ఆస్ట్రేలియా, యూకే బాటలోనే పయనిస్తున్న యూఏఈ
- దశల వారీగా కొత్త నిబంధనల అమలుకు ప్రణాళికలు

న్యూఢిల్లీ,జూన్ 18( మహా ప్రభ)
సామాజిక మాధ్యమాలు పిల్లలపై దుష్ప్రభావం చూపుతున్నాయని ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో సోషల్ మీడియా కట్టడికి పలు దేశాలు కొత్త చట్టాలు తీసుకొస్తున్నాయి. తాజాగా ఈ జాబితాలో అరబ్ దేశం యూఏఈ కూడా చేరింది. సామాజిక మాధ్యమ వేదికల వినియోగానికి కనీస వయసును 15 ఏళ్లుగా నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన తీర్మానాన్ని యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ గురువారం ఆమోదించింది. దాంతో ఈ తరహా నిబంధన తీసుకొచ్చిన తొలి అరబ్ దేశం గా యూఏఈ నిలిచింది.కొత్త నిబంధనల ప్రకారం.. 15 ఏళ్లలోపు చిన్నారులు సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత ఖాతాలను తెరిచేందుకు అనుమతి ఉండదు. అంతేకాదు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల్లోని కొన్ని రకాల ఫీచర్లపై వీరికి యాక్సెస్ కల్పించకూడదు. వయసు సంబంధిత కంటెంట్‌పై ఆంక్షలు, స్క్రీన్ టైమ్, యాప్ వినియోగ సమయంపై పరిమితి వంటి రూల్స్‌ను ఆయా ప్లాట్‌ఫామ్‌లు తీసుకురావాల్సి ఉంటుంది. సోషల్ మీడియాతో పిల్లలకు పొంచి ఉన్న ముప్పును తప్పించడంతో పాటు ఆరోగ్యకరమైన డిజిటల్ వాతావరణాన్ని అందించడమే లక్ష్యంగా ఈ నిబంధనలు తీసుకొచ్చినట్లు యూఏఈ ప్రభుత్వం వెల్లడించింది. ఈ కొత్త నిబంధనలకు అనుగుణంగా ప్లాట్‌ఫామ్‌ల్లో మార్పులు చేసేందుకు సోషల్ మీడియా కంపెనీలకు యూఏఈ -మిగతా 3 లో



## పవన్ కల్యాణ్‌పై ఎందుకు కేసు పెట్టలేదు..?

- తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత ఘాటు విమర్శలు
- కరీంనగర్‌లో టీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో 'రౌండ్ టేబుల్' సమావేశం
- సీఎం రేవంత్ రెడ్డి వచ్చాక తెలంగాణ భావజాలంపై దాడులు
- ఉద్యమ గడ్డ కరీంనగర్‌లో తెలంగాణ తల్లి విగ్రహం లేకపోవడం అవమానకరం
- కేటీఆర్ సిరిసిల్లకు కేవలం 'విజిటింగ్ టూరిస్ట్' మాత్రమేనంటూ ఎద్దేవా

కరీంనగర్ జూన్ 18( మహా ప్రభ)
ప్రాంతీయవాదాన్ని వేర్పాటువాదంతో పోల్చిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు కేసు పెట్టలేదని తెలంగాణ రక్షణ సేన (టీఆర్‌ఎస్) అధ్యక్షురాలు కవిత ప్రశ్నించారు. కేసు పెట్టడం చేతగాని ప్రభుత్వం తెలంగాణలో ఉందని విమర్శించారు. కరీంనగర్‌లో తెలంగాణ రక్షణ సేన జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఈ విషయాన్ని ప్రాధాన్యత లేని అంశంగా భావిస్తోందన్నారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక పలువురు నేతలు తెలంగాణ భావజాలంపై -మిగతా 3 లో



## బంగాళాఖాతంలోకి పాకిస్థాన్ సబ్‌మెరైన్..!

- చైనా సాయంతో 'హ్యాంగర్ క్లాస్' జలంతర్గామి కొనుగోలు
- హిందూ మహాసముద్రంలో పరిధిని విస్తరిస్తున్న పాక్
- 1971 యుద్ధం తర్వాత మళ్లీ బంగాళాఖాతంలోకి..
- శత్రు రాడార్లకు చిక్కకుండా నీటిలోనే ఉండే అత్యాధునిక సాంకేతికత
- విశాఖ తూర్పు నౌకాదళ స్థావరానికి కొత్త సవాల్
- చైనా-పాక్ వ్యూహాలకు దీటుగా బదులిచ్చేందుకు భారత్ సన్నద్ధం

న్యూఢిల్లీ జూన్ 18( మహా ప్రభ)
భారతదేశానికి అత్యంత కీలకమైన బంగాళాఖాతం లో వ్యూహాత్మక ఉనికిని చాటుకోవడానికి పాకిస్థాన్ నౌకాదళం సరికొత్త ప్రణాళికలు సిద్ధం చేస్తున్నది. చైనా సాయంతో తమ నౌకాదళంలోకి కొత్తగా చేర్చుకున్న అత్యాధునిక హ్యాంగర్ క్లాస్ జలాంతర్గాముల ను ఈ ప్రాంతంలో మోహరించాలని పాకిస్థాన్ భావిస్తున్నది. -మిగతా 3 లో



### మమతా బెనర్జీకి కోల్‌కతా
## హైకోర్టులో ఎదురుదెబ్బ

- ప్రతిపక్ష నేతగా రితబ్రతనే కొనసాగిస్తూ కోర్టు నిర్ణయం
- అసెంబ్లీ స్పీకర్ నిర్ణయాన్ని సమర్థించిన హైకోర్టు
- పార్టీపై తిరుగుబాటు చేసిన 64 మంది టీఎంసీ ఎమ్మెల్యేలు
- స్పీకర్ రతీంద్ర బోస్ నిర్ణయంలో జోక్యం చేసుకోలేమన్న జస్టిస్ కృష్ణా రావు
- మమత పిటిషన్‌పై స్పీకర్, ప్రతివాదులకు కోర్టు నోటీసులు
- అఫిడవిట్ దాఖలుకు ప్రతివాదులకు రెండు వారాల గడువు
- జూలై 28కి తదుపరి విచారణ వాయిదా

న్యూఢిల్లీ జూన్ 18( మహా ప్రభ)
టీఎంసీ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం మమతా బెనర్జీకి కోల్‌కతా హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. టీఎంసీ రెబల్ నేత రితబ్రతా బెనర్జీని అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా గుర్తిస్తూ స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని హైకోర్టు సమర్థించింది. ఇప్పటికిప్పుడు ఈ విషయంలో ఎలాంటి మార్పునకు ఆదేశించలేమని కోర్టు తెలిపింది. ఈ మేరకు కోల్‌కతా హైకోర్టు జడ్జి జస్టిస్ క్రిష్ణా రావ్ ఈ కేసుపై నిర్ణయం తీసుకున్నారు. టీఎంసీకి చెందిన ఎమ్మెల్యేలు చాలా మంది మమతకు, పార్టీకి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన సంగతి తెలిసిందే.64 మంది ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేసి, తమ పార్టీ తరఫున రితబ్రతా బెనర్జీని అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా గుర్తించాలని బెంగాల్ స్పీకర్ రతింద్ర బోస్‌ను కోరారు. 90 మంది ఎమ్మెల్యేల్లో 64 -మిగతా 3 లో



## మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం
# కట్టుబడి ఉంది

- ఉర్దూ అకాడమీ స్వర్ణోత్సవాలు: రాష్ట్రవ్యాప్తంగా భారీ ముషాయిరాలు
- యుద్ధప్రాతిపదికన మైనారిటీ గురుకుల భవనాల నిర్మాణం
- 'రాజీవ్ యువ వికాసం' ద్వారా మైనారిటీ యువతకు స్వయం ఉపాధి
- క్రైస్తవ మైనారిటీల సంక్షేమానికి ప్రత్యేకంగా రూ. 50 కోట్లు
- వక్ఫ్ భూముల రక్షణకు కఠినమైన చట్టపరమైన చర్యలు
- మైనారిటీ స్మశాన వాటికల స్థల సేకరణకు కలెక్టర్లకు ఆదేశాలు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉన్నత స్థాయి సమీక్ష

హైదరాబాద్,జూన్ 18( మహా ప్రభ)
రాష్ట్రంలోని మైనార్టీల సామాజిక, ఆర్థిక, విద్యాభివృద్ధికి తమ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇందుకోసం బడ్జె ట్‌లో భారీగా నిధులను కేటాయించామని, వాటికి సంబంధించిన అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన వేగవంతం చేస్తున్నామని ఆయన వెల్లడించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో మైనార్టీల సంక్షేమం, వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శనివారం ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు. ఉర్దూ అకాడమీ స్వర్ణోత్సవాల సందర్భంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తో పాటు అన్ని జిల్లా కేంద్రాల్లో ఉర్దూ సంస్కృతిని ప్రతిబింబించేలా -మిగతా 3 లో


## ప్రభుత్వ భూముల కబ్జా
# నిరోధానికే హైడ్రా

### పేదల జోలికి వెళ్లకుండా..కబ్జాదారుల భరతం పడుతోంది

- ఢిల్లీ తరహా కాలుష్య ముప్పు రాకూడదనే హరితహారానికి పెద్దపీట
- ఎవరు అడ్డుపడినా మూసీ నది ప్రక్షాళన, పునరుజ్జీవం జరిగి తీరుతుంది
- మూసీ మురికి కన్నా కల్వకుంట్ల విషం ప్రమాదం
- గుర్రంగూడ ఎకో పార్కులో వనమహోత్సవం.. నాగలింగం మొక్క నాటిన సీఎం
- మొక్కను నాటి ప్రసంగించిన సిఎం రేవంత్ రెడ్డి

రంగారెడ్డి జూన్ 18( మహా ప్రభ)
ఎవరైనా ప్రభుత్వ భూములను కబ్జా చేయాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. కబ్జాలతో ప్రజలకు సమస్యలు రాకూడదనే హైడ్రా తీసుకువచ్చామని ప్రస్తావించారు. హైడ్రాను ఒక భూతంలా కొందరు చూపెడుతు న్నారని ధ్వజమెత్తారు. హైడ్రా పేదల జోలికి వెళ్లదని.. కబ్జాదారుల భరతం పడుతుందని స్పష్టం చేశారు. గుర్రంగూడ ఎకో పార్క్‌ను కబ్జా చేయాలని కొంతమంది చూశారని ఆరోపించారు. వనస్థలిపురంలో దేవుడి భూములనూ కూడా కబ్జా పెట్టారని తీవ్ర ఆగ్రహం -మిగతా 3 లో






### కొత్త డార్క్ వెబ్‌గా
## టెలిగ్రామ్ యాప్..!

- నేరగాళ్లకు అడ్డాగా మారిన మెసేజింగ్ ప్లాట్‌ఫామ్
- కేంద్ర ప్రభుత్వం సంచలన ఆరోపణలు.. ఢిల్లీ హైకోర్టుకు నివేదిక
- నీట్ రీ-ఎగ్జామ్ నేపథ్యంలో టెలిగ్రామ్‌పై తాత్కాలిక ఆంక్షలు
- ప్రైవసీ ఫీచర్ల చాటున దగుల్బాజీ ముఠాల గుట్టు
- డ్రగ్స్ అక్రమ రవాణా, ఉగ్రవాద ప్రచారానికి వేదికగా గ్రూపులు
- చైల్డ్ పోర్నోగ్రఫీ, డేటా చోరీపై కేంద్రం తీవ్ర ఆందోళన

న్యూఢిల్లీ, జూన్ 18( మహా ప్రభ)
మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ టెలిగ్రామ్‌పై కేంద్రం సంచలన ఆరోపణలు చేసింది. ఈ యాప్‌ను 'కొత్త డార్క్ వెబ్'గా పేర్కొన్న కేంద్రం.. ఇది నేరగాళ్లకు అడ్డగా మారిందని ఆరోపించింది. సైబర్ నేరగాళ్లు, అతివాదులు, డ్రగ్ ముఠా సభ్యులు చట్టం నుంచి తప్పించుకునేందుకు ఈ యాప్ ను ఎక్కువగా వినియోగిస్తున్నారని దుయ్యబట్టింది. ఈ మేరకు దిల్లీ హైకోర్టుకు అఫిడవిట్ సమర్పించింది. నీట్ రీఎగ్జామ్ నేపథ్యంలో దేశంలో టెలిగ్రామ్ వినియోగంపై కేంద్రం ఇటీవల తాత్కాలిక నిషేధం విధించిన సంగతి తెలిసిందే. దీన్ని సవాల్ చేస్తూ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ దిల్లీ హైకోర్టును -మిగతా 3 లో

## రోడ్డు ప్రమాదాల్లో తెలంగాణ టాప్..!




- షాకింగ్ నిజాలు వెల్లడించిన కేంద్ర నివేదిక
- జాతీయ సగటు కంటే భారీగా పెరిగిన ప్రమాదాలు
- ఏడాది కాలంలోనే 13.5 శాతం పెరుగుదల
- రహదారులపై నెత్తురు.. గతేడాది 7,900 మంది మృతి
- మృత్యుపాశంగా మారుతున్న 'అతివేగం'
- హిట్ అండ్ రన్, డీకొట్టడాలే ప్రధాన కారణాలు
- ప్రమాదాల కట్టడికి రవాణా శాఖ సరికొత్త చర్యలు

3

## అమెరికాపై
# విజయం సాధించాం



- ప్రకటించిన ఇరాన్
- ఫ్రాన్స్‌లో ట్రంప్-పెజెష్కియాన్ ఒప్పందం
- ట్రంప్ సంతకమే అమెరికా లొంగుబాటుకు సాక్ష్యం
- హోర్ముజ్ జలసంధిపై ఇరాన్‌దే సర్వాధికారం
- ఇజ్రాయెల్ దాడులు ఆపకుంటే ఉల్లంఘనే!
- తుది నిర్ణయానికి 60 రోజుల గడువు

3

# మహిళ గ్యాంగ్ రేప్.. మర్మాంగంలో బుల్లెట్



**బెగుసరాయి జూన్ 18( మహా ప్రభ)**
బీహార్ లో గ్యాంగ్ రేప్ ఘటన జరిగింది. బెగుసురాయిలోని ఓ ఇంట్లోకి అయిదుగురు వ్యక్తులు ప్రవేశించి.. మహిళపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. భర్తను ఓ గదిలో కట్టిపడేసి, మహిళను బయటకు తీసుకెళ్లి గ్యాంగ్ రేప్ చేశారు. తీవ్ర కడుపు నొప్పితో బాధపడుతున్న బాధితురాలిని ఆస్పత్రికి తరలించారు. అయితే చికిత్స సమయంలో డాక్టర్లు షాక్ అయ్యారు. బాధితురాలి మర్మాంగం నుంచి ఓ బుల్లెట్, రాయి, చెక్క ముక్కను తీశారు. అత్యంత క్రూర రీతిలో దుండగులు రేప్‌కు పాల్పడినట్లు పోలీసులు చెప్పారు.చాకియా పోలీసు స్టేషన్ పరిధిలో జూన్ 11వ తేదీన ఈ ఘటన జరిగింది. రాత్రి 11.30 నిమిషాల సమయంలో టాయిలెట్ కోసం వెళ్లినప్పుడు అయిదుగురు వ్యక్తులు ఇంట్లోకి చొరబడినట్లు బాధితురాలు చెప్పింది. భర్తను ఓ రూమ్‌లో తాళం వేసి, తన నోరు నొక్కి అత్యాచారానికి పాల్పడినట్లు ఆ మహిళ ఫిర్యాదులో పేర్కొన్నది. చికిత్స కోసం తొలుత బరౌనీ ఆస్పత్రికి, ఆ తర్వాత సదర్ ఆస్పత్రికి వెళ్లినట్లు చెప్పింది.సదర్ ఆస్పత్రిలో చికిత్స సమయంలో తన మర్మాంగం నుంచి బుల్లెట్, రాయి, చెక్క ముక్కను తీసినట్లు ఆమె పేర్కొన్నది. గ్యాంగ్ రేప్ సమయంలో స్పృహ కోల్పోవడం వల్ల ఎలా తన ప్రైవేట్ భాగాల్లోకి ఆ వస్తువులు వచ్చాయో తెలియలేదన్నది. మూడు నెలల క్రితం కూడా ఓసారి ముగ్గురు వ్యక్తులు తమ ఇంట్లోకి చొరబడి గ్యాంగ్ రేప్‌కు ప్రయత్నించినట్లు ఆమె చెప్పింది. పోలీసులకు ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నది. ఈ షాకింగ్ కేసులో దర్యాప్తు చేపడుతున్నామని డీఎస్పీ ఆనంద్ కుమార్ పాండే తెలిపారు. నిందితులను త్వరలో పట్టుకోనున్నట్లు పోలీసులు చెప్పారు.

# ధర్మస్థల వివాదంతో నాకు సంబంధం లేదు: ప్రకాశ్ రాజ్

**న్యూఢిల్లీ జూన్ 18( మహా ప్రభ)**



కర్నాటకలోని ధర్మస్థల వివాదంలో తన ప్రమేయం ఉందంటూ వస్తున్న ఆరోపణలను ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్ తీవ్రంగా ఖండించారు. ఆలయ ప్రతిష్టను దెబ్బతీసేందుకు రూ. 200 కోట్లతో కుట్ర జరిగిందని, అందులో తనకూ పాత్ర ఉందని ముసుగు ధరించిన చిన్నయ్య అనే వ్యక్తి చేసిన ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. ఈ వివాదంతో తనకు ఎలాంటి సంబంధం లేదని బుధవారం బెంగళూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో స్పష్టం చేశారు. ఈ వివాదం గురించి తనకు ముందస్తు సమాచారం లేదని, తన పేరును కావాలనే ఇందులోకి లాగుతున్నారని ప్రకాశ్ రాజ్ పేర్కొన్నారు. సామాజిక కార్యకర్త గిరీశ్ మట్టన్నవర్ తనను సంప్రదించి, చిన్నయ్య అనే వ్యక్తి తనతో మాట్లాడాలని ఆశిస్తున్నట్లు తెలిపారని వెల్లడించారు. తమిళంలో మాట్లాడిన చిన్నయ్య తనను కలవాలని కోరగా, తాను నిరాకరించినట్లు చెప్పారు. అనంతరం అతను పంపిన వాయిస్ మెసేజ్‌ను సిట్ చీఫ్ ప్రణబ్ మొహంతికి పంపి, ఒక బాధ్యతాయుతమైన పౌరుడిగా తన కర్తవ్యాన్ని నిర్వర్తించానని వివరించారు. ధర్మస్థల ఆలయ ప్రతిష్టను భంగపరచడానికి కేరళ నుంచి రూ. 200 కోట్లు అందాయని, ఈ కుట్రలో ప్రకాశ్ రాజ్ భాగస్వామిగా ఉన్నారని ఆరోపిస్తూ చిన్నయ్య కర్ణాటక హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఆరోపణలపై ప్రకాశ్ రాజ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరాధారమైన ఆరోపణలు చేస్తూ తన పేరును వివాదాల్లోకి నెడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# రైతులకు కేంద్రం శుభవార్త..



**న్యూఢిల్లీ జూన్ 18( మహా ప్రభ)**
దేశవ్యాప్తంగా ఉన్న రైతులకు కేంద్రం శుభవార్త చెప్పింది. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 23వ విడత నగదును జూన్ 20వ తేదీన లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో నేరుగా జమ చేయనుంది. పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ జిల్లా తారకేశ్వర్‌లో జరిగే బహిరంగ సభలో ప్రధాని ఈ నిధులను విడుదల చేయనున్నారు. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ప్రక్రియ ద్వారా ఈ ఆర్థిక సహాయం అందనుంది.

# వాహనాల ధరలు పెంచిన టాటా మోటార్స్

**న్యూఢిల్లీ జూన్ 18( మహా ప్రభ)**



జులై 1 నుంచి తమ వాణిజ్య వాహనాల ధరలను 2.5 శాతం పెంచుతున్నట్లు టాటా మోటార్స్ కమర్షియల్ వెహికల్స్ ప్రకటించింది. పెరుగుతున్న వస్తువుల ధరలు, ఇన్‌పుట్ వ్యయాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ తెలిపింది. మోడల్, వేరియంట్‌ను బట్టి ధరల్లో మార్పులు ఉంటాయని పేర్కొంది. ఇదివరకే ప్రయాణికుల వాహనాల ధరలను 1.5 శాతం పెంచిన సంగతి తెలిసిందే.

# ఢిల్లీలో భారీ సైబర్ మోసం..

## మాజీ ప్రధాని కొడుకు ఖాతాల నుంచి కోట్ల రూపాయలు స్వాహా..!

**న్యూఢిల్లీ జూన్ 18( మహా ప్రభ)**
దేశ రాజధాని ఢిల్లీ లో అత్యంత అధునాతన సాంకేతికతతో కూడిన ఒక భారీ సైబర్ మోసం వెలుగులోకి వచ్చింది. భారత మాజీ ప్రధాని ఇందర్ కుమార్ గుజ్రాల్ కుమారుడు, పార్లమెంట్ మాజీ సభ్యుడైన నరేష్ గుజ్రాల్ ఈ సైబర్ నేరగాళ్ల బారినపడ్డారు. టెక్స్‌టైల్స్, లెదర్ ఉత్పత్తుల తయారీ పరిశ్రమను నడుపుతున్న నరేష్ గుజ్రాల్ వాట్సాప్ ప్రొఫైల్ ఫోటోను దొంగిలించిన కేటుగాళ్లు.. ఆయన పేరుతో ఒక నకిలీ వాట్సాప్ ఖాతా ను సృష్టించారు. జూన్ 12 నుంచి 16వ తేదీల మధ్య కాలంలో సదరు నకిలీ ఖాతా ద్వారా గుజ్రాల్ కంపెనీకి చెందిన నమ్మకస్థుడైన ఉద్యోగిని సంప్రదించి, అత్యవసరంగా కొన్ని బ్యాంకు ఖాతాలకు కోట్ల రూపాయల నగదును బదిలీ చేయించారు.అవతలి వ్యక్తి తన యజమానేనని నమ్మిన ఆ ఉద్యోగి ఎలాంటి అనుమానం లేకుండా



నాలుగు వేర్వేరు లావాదేవీల ద్వారా కోట్ల రూపాయలను సైబర్ నేరగాళ్లు సూచించిన ఖాతాల్లోకి బదిలీ చేశారు. జూన్ 16న ఈ నగదు బదిలీల సమాచారాన్ని సదరు ఉద్యోగి నరేష్ గుజ్రాల్ కుమార్తె దీక్షా గుజ్రాల్‌కు తెలియజేయడంతో ఈ భారీ మోసం వెలుగులోకి వచ్చింది. ఆమె వెంటనే తన తండ్రిని సంప్రదించగా.. తాను ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని ఆయన స్పష్టంచేశారు. దాంతో అప్రమత్తమైన కుటుంబసభ్యులు జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ ద్వారా తక్షణమే ఫిర్యాదు చేసి ఎలక్ట్రానిక్ ఎఫ్ఐఆర్ నమోదు చేయించారు. ఈ మోసంపై 78 ఏళ్ల నరేష్ గుజ్రాల్ స్పందిస్తూ.. ఢిల్లీ సైబర్ క్రైమ్ సంస్థలు, బ్యాంకులు అత్యంత వేగంగా స్పందించి మోసపోయిన మొత్తంలో దాదాపు 70 శాతం డబ్బును వివిధ ఖాతాల్లో స్తంభింపజేయగలిగారని చెప్పారు. ఇలాంటి మోసాలు జరిగినప్పుడు నష్టాన్ని తగ్గించుకోవడానికి ప్రజలు ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. చార్టర్డ్ అకౌంటెంట్ కూడా అయిన నరేష్ గుజ్రాల్ కంపెనీలోనే ఈ తరహా మోసం జరగడం కార్పొరేట్ వర్గాలను ఆందోళనకు గురిచేస్తోంది. ఈ నకిలీ వాట్సాప్ దోపిడీకి పాల్పడిన సూత్రధారులను పట్టుకోవడానికి ఢిల్లీ పోలీసులు ముమ్మర దర్యాప్తు జరుపుతున్నారు.

# రష్యా సైనిక దళాల్లోకి 'బ్రహ్మోస్'..

## భారత్ నుంచి క్షిపణుల సరఫరాకు సన్నాహాలు!

**న్యూఢిల్లీ జూన్ 18( మహా ప్రభ)**
బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూయిజ్ మిస్సైల్‌ను రష్యా కొనుగోలు చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. రష్యా తన సైనిక దళాల్లోకి ఈ అత్యాధునిక క్షిపణి వ్యవస్థను ప్రవేశపెట్టాలని భావిస్తున్నది. బ్రహ్మోస్ క్షిపణిపై రష్యా ఆసక్తిని కనబరుస్తున్నదని బ్రహ్మోస్ ఏరోస్పేస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జైతీర్థ జోషి తెలిపారు. నాగపూర్‌లోని సోలార్ ఇండస్ట్రీస్ ఇండియా లిమిటెడ్ సంస్థ 100వ స్వదేశీ బూస్టర్‌ను ఉత్పత్తి చేస్తున్న నేపథ్యంలో ఆయన మీడియాను ఉద్దేశించి మాట్లాడారు. బ్రహ్మోస్ ప్రోగ్రామ్‌లో రష్యా భాగస్వామ్యమే అయినా, ఈ క్షిపణిని తమ సైనిక దళాల్లోకి తీసుకెళ్లేందుకు ఆ దేశం ఆసక్తి ప్రదర్శిస్తుందని జోషి తెలిపారు.బ్రహ్మోస్ అంశంలో రష్యా సర్కారు ఆసక్తితో ఉందన్నారు. ఈ అంశంలో ఆ దేశంతో చర్చలు జరుగుతున్నాయని, భవిష్యత్తు




అవసరాలను దృష్టిలో పెట్టుకుని బ్రహ్మోస్‌ను రష్యా కోరుతున్నట్లు జోషి చెప్పారు. భవిష్యత్తులో రష్యాకు అవసరమయ్యే క్షిపణులను ఇండియా నుంచి పంపిస్తారా అని అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ.. రష్యా తయారీ సంస్థలకు భారతీయ పరిశ్రమలు ఊతం అందిస్తాయన్నారు. రష్యా వద్ద సౌకర్యాలు ఉన్నాయని, కానీ అవి సరిపోకపోవచ్చు అని, ఈ అంశంలో రష్యాతో లోతుగా స్టడీ చేసి, అవసరమైన క్షిపణులను పంపనున్నట్లు జోషి తెలిపారు. భారత్‌కు చెందిన డీఆర్డీవో, రష్యాకు చెందిన ఎన్‌పీవో మషినోస్ట్రోయేనియా సంయుక్తంగా బ్రహ్మోస్ క్షిపణిని డెవలప్ చేస్తున్నాయి. భారత రక్షణ రంగంలో ఇప్పుడు బ్రహ్మోస్ ఓ కీలక ఎగుమతి వస్తువుగా మారింది. బ్రహ్మోస్ క్షిపణికి ప్రపంచవ్యాప్తంగా మంచి పేరు వచ్చిందని, సుమారు 25 ఏళ్ల పాటు సాగిన డెవలప్మెంట్, టెస్టింగ్, ఆపరేషనల్ డెవలప్మెంట్ ఫలితమే బ్రహ్మోస్ అని జోషి పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో బ్రహ్మోస్‌ను సమర్థవంతంగా వినియోగించినట్లు చెప్పారు. ఆపరేషన్ సింధూర్ వేళ లైవ్ టెస్ట్ చేశామని, ఆ సక్సెస్ స్టోరీ ప్రపంచం అంతా చూసిందన్నారు. బ్రహ్మోస్ క్షిపణులను ఖరీదు చేసేందుకు వియత్నాం కూడా ఆసక్తిగా ఉన్నది. అయితే ఆ డీల్‌కు చెందిన చివరి దశ క్లియరెన్స్‌లు కావాల్సి ఉందని జోషి అన్నారు. కొన్ని తూర్పు, పశ్చిమ దేశాలు కూడా బ్రహ్మోస్‌ను ఖరీదు చేసేందుకు ఆసక్తిగా ఉన్నట్లు ఆయన చెప్పారు.

# స్మార్ట్‌ఫోన్లపై తాలిబన్ల నిషేధం..

## ప్రభుత్వ అధికారులు వాడితే కఠిన చర్యలు.. వందల ఫోన్లు ధ్వంసం


**న్యూఢిల్లీ జూన్ 18( మహా ప్రభ)**
ఆఫ్ఘనిస్తాన్‌లో తాలిబన్ల పాలన నడుస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా ప్రభుత్వానికి సంబంధించి తాలిబన్లు కీలక నిర్ణయం తీసుకున్నారు. దేశంలో ప్రభుత్వ అధికారులు స్మార్ట్‌ఫోన్లు వాడకుండా నిషేధం విధించారు. అంతేకాదు.. అధికారులు స్మార్ట్‌ఫోన్లు వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, వారివద్ద ఉన్న స్మార్ట్‌ఫోన్లను తీసుకుని, అన్నింటినీ కలిపి బహిరంగంగా ధ్వంసం చేశారు. ఈ అంశంపై తాలిబన్ మిలిటరీ కోర్టులు అధికారులకు ఆదేశాలు జారీ చేశాయి. ఉన్నతాధికారుల నుంచి జనరల్ స్టాఫ్ వరకు ఈ ఆదేశాలు వర్తిస్తాయి. వీరెవరూ స్మార్ట్‌ఫోన్లు వాడటానికి వీల్లేదు. సుప్రీం లీడర్‌కు మాత్రమే ఫోన్



వాడేందుకు అనుమతించారు. ఈ ఆదేశాలు అధికారికంగా వెలువడటం మాత్రమే కొత్త. కానీ, కొంతకాలంగా ఈ ఫోన్ల వాడకంపై అనేక ఆంక్షల్ని తాలిబన్లు అనధికారికంగా అమలు చేస్తున్నారు. తాజా ఆదేశాల ప్రకారం ఎవరైనా అధికారి ఫోన్ వాడుతూ పట్టుబడితే ఆ ఫోన్‌ను వెంటనే ధ్వంసం చేస్తారు. అలాగే, కోర్టు నియమాలకు అనుగుణంగా, షరియా చట్టాలకు అనుగుణంగా శిక్షలు విధిస్తారు. ఈ ఆదేశాలకు అనుగుణంగా ఇప్పటికే అధికారుల వద్ద ఉన్న ఫోన్లను తాలిబన్లు స్వాధీనం చేసుకున్నారు. వందలాది ఫోన్లను ఒకేచోట చేర్చి ధ్వంసం చేశారు. ఫోన్లు వాడటం వల్ల కొన్ని కీలక డాక్యుమెంట్లు లీక్ కావడం, ఉత్పత్తి తగ్గిపోవడం, పనులు మందగించడం వంటి కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నారు. అధికారులు ఫోన్లు వాడటం వల్ల సున్నితమైన సమాచారం లీకవుతోందని తాలిబన్లు గుర్తించారు. కొందరు అధికారులు ఫోన్లు వాడుతూ పని చేయడం లేదు. అలాగే, మీటింగ్ జరిగేటప్పుడు కూడా ఫోన్లకే అతుక్కుపోతున్నారు. కొన్ని అంశాలపై నిర్ణయం తీసుకున్నప్పుడు సుప్రీం లీడర్ సంతకం చేయకముందే దానికి సంబంధించిన వివరాలు ప్రజలకు చేరిపోతున్నాయి. ఇలాంటి అంశాలపై ఆందోళన వ్యక్తం చేసిన తాలిబన్లు తాజాగా అధికారికంగా ఫోన్లను నిషేధిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

# నీట్ పరీక్ష వాయిదా వదంతులు నమ్మొద్దు..

**న్యూఢిల్లీ జూన్ 18( మహా ప్రభ)**
నీట్-యూజీ రీటెస్టు ను పకడ్బందీగా నిర్వహించేందుకు విస్తృతమైన ఏర్పాట్లు చేశామని 'నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ' తెలిపింది. విద్యార్థులు ప్రశాంతంగా ఉండి పరీక్ష సన్నద్ధతపై దృష్టి పెట్టాలని సూచించింది. షెడ్యూల్ ప్రకారం.. ఈ నెల 21న రీటెస్టు ఉంటుందని, పరీక్ష వాయిదా పడుతుందని వస్తున్న వదంతులను, సోషల్ మీడియా (ాశీఎఖుశ్రీ వీవఎఱు) వేదికగా జరిగే దుష్ప్రచారాన్ని నమ్మొద్దని 'ఎక్స్' వేదికగా ప్రకటన చేసింది. ఎన్‌టీఏ నుంచి వచ్చే అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని తెలిపింది. మరోవైపు పరీక్ష నిర్వహణపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ (ఇష్ట్రఘతీఎవఅఅతీఱ ూతీఱఎష్ట్రుఅ) ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.అభ్యర్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే మే 3 నాటి పరీక్షను రద్దు చేశామని, ఈ వ్యవహారం నుంచి పాఠాలు నేర్చుకుని పరీక్షా ప్రక్రియను మరింత బలోపేతం చేశామని ఎన్‌టీఏ అధికారులు తెలిపారు. సంబంధిత మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలు,




భద్రతా సంస్థల సమన్వయంతో పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. పటిష్టమైన, బహుళ అంచెల భద్రతా చర్యలు తీసుకుంటున్నామని, ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పరీక్ష సంబంధిత ఒత్తిడిని ఎదుర్కొంటున్న విద్యార్థులు 'మానస్' మానసిక ఆరోగ్య హెల్ప్‌లైన్ నంబర్‌ను సంప్రదించి సాయం కోరవచ్చని ఎన్‌టీఏ సూచించారు. 'పరీక్షకు ఇప్పటికే సిద్ధమయ్యారు కాబట్టి అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడంపైనే దృష్టి పెట్టండి. ప్రశాంతంగా ఉండండి. బాగా విశ్రాంతి తీసుకోండి. మీ నుంచి ఇదే కోరుకుంటున్నాం' అని అభ్యర్థులను ఉద్దేశించి ఎన్‌టీఏ పేర్కొంది. తల్లిదండ్రులు, అధ్యాపకులు కూడా విద్యార్థులను ప్రశాంతంగా ఉంచాలని, ధ్రువీకరించని సమాచారాన్ని వారితో షేర్ చేసుకోవద్దని విజ్ఞప్తి చేసింది. వారు స్థిరమైన మనసుతో, నిశ్చింతగా పరీక్షకు వెళ్లేలా చూడాలని సూచించింది. పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో మే 3 నాటి నీట్-యూజీ పరీక్ష రద్దయిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై ప్రస్తుతం సీబీఐ దర్యాప్తు కొనసాగుతోంది.

# రోడ్డు ప్రమాదాల్లో తెలంగాణ టాప్..!

- షాకింగ్ నిజాలు వెల్లడించిన కేంద్ర నివేదిక
- జాతీయ సగటు కంటే భారీగా పెరిగిన ప్రమాదాలు
- ఏడాది కాలంలోనే 13.5 శాతం పెరుగుదల
- రహదారులపై నెత్తురు.. గతేడాది 7,900 మంది మృతి
- మృత్యుపాశంగా మారుతున్న 'అతివేగం'
- హిట్ అండ్ రన్, ఢీకొట్టడాలే ప్రధాన కారణాలు
- ప్రమాదాల కట్టడికి రవాణా శాఖ సరికొత్త చర్యలు




దేశంలోని ఇతర ప్రధాన రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో రోడ్డు ప్రమాదాలు ఆందోళనకర స్థాయిలో పెరుగుతున్నాయి. కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా గణాంకాలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. 2023లో రాష్ట్రవ్యాప్తంగా 22,903 రోడ్డు ప్రమాదాలు నమోదు కాగా, 2024 నాటికి ఆ సంఖ్య 25,986 కి చేరింది. కేవలం ఏడాది కాలంలోనే ప్రమాదాల సంఖ్య 13.5 శాతం పెరగడం గమనార్హం. ఇది జాతీయ సగటు వృద్ధిరేటు (1.5 శాతం) కంటే చాలా రెట్లు అధికంగా ఉండటం గమనార్హం. ఈ ప్రమాదాల కారణంగా సంభవిస్తున్న మరణాల సంఖ్య సైతం భారీగానే ఉంది. 2024లో రాష్ట్రంలో జరిగిన వివిధ ప్రమాదాల్లో సుమారు 7,900 మంది ప్రాణాలు కోల్పోయారు. మరణాల వృద్ధిరేటు (3.7 శాతం) దక్షిణ భారతదేశంలోని ఇతర రాష్ట్రాల్లో కంటే తెలంగాణలోనే అత్యధికంగా నమోదైంది. ఈ ప్రమాదాలకు ప్రధాన కారణంగా మితిమీరిన వేగాన్ని అధికారులు గుర్తించారు. ఒక్క అతివేగంవల్లే 7,500 కంటే ఎక్కువ ప్రమాదాలు జరగ్గా సుమారు 2,760 మంది మృత్యువాతపడ్డారు. వీటితోపాటు హిట్ అండ్ రన్ కేసులు, వాహనాలను వెనుక నుంచి లేదా పక్క నుంచి ఢీకొట్టడం వంటి ఘటనలు కూడా వేలాది మంది మరణాలకు కారణమవుతున్నాయి. అయితే, ప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరగడంపై రవాణా శాఖ (ఆర్టీఏ) అధికారులు భిన్నమైన వాదన వినిపిస్తున్నారు. గతంలో నమోదుకాని చిన్నచిన్న ప్రమాదాలను కూడా ప్రస్తుతం రికార్డు చేస్తుండటం వల్లే గణాంకాలలో ఈ పెరుగుదల కనిపిస్తోందని వారు చెబుతున్నారు. రహదారి భద్రతను మెరుగుపరిచేందుకు ఇప్పటికే జిల్లాస్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తద్వారా రోడ్ల ఇంజినీరింగ్ లోపాలను సరిదిద్దడం, నిబంధనల అమలును కట్టుదిట్టం చేయడం, ప్రమాద సమయాల్లో తక్షణ అత్యవసర స్పందన వంటి చర్యలు చేపడుతున్నట్లు అధికారులు వెల్లడించారు.

## మమతా బెనర్జీకి కోల్‌కతా హైకోర్టులో ఎదురుదెబ్బ

మొదటి తరువాయి

మంది ఎమ్మెల్యేలు రితబ్రతకు మద్దతు ఇవ్వడంతో ఆయననే ప్రతిపక్ష నేతగా గుర్తిస్తూ స్పీకర్ నిర్ణయం తీసుకున్నారు. అయితే, తాము సూచించిన ఎమ్మెల్యేను కాకుండా.. స్పీకర్ తిరుగుబాటు ఎమ్మెల్యేను అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా గుర్తించడాన్ని సవాలు చేస్తూ మమతా బెనర్జీ కోల్‌కతా హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై తాజాగా జస్టిస్ క్రిష్ణా రావ్ ఆధ్వర్యంలోని బెంచ్ విచారణ జరిపింది. అసెంబ్లీ స్పీకర్ నిర్ణయంలో జోక్యం చేసుకోలేమని, ఇప్పటికిప్పుడు ప్రతిపక్ష నేతగా రితబ్రతను మార్చలేమని కోర్టు తెలిపింది. ఈ అంశంపై స్పందించాలని స్పీకర్‌తోపాటు, ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. ఈ అంశంలో తమ స్పందన తెలియజేయాలని కోరింది. దీనిపై స్పందించిన ప్రతివాదులు.. తాము అఫిడవిట్ సమర్పించేందుకు మూడు వారాల గడువు కావాలని కోరారు. అయితే, కోర్టు రెండు వారాల సమయం ఇచ్చింది. అలాగే, తదుపరి విచారణ జూలై 28కి వాయిదా వేసింది. అప్పటివరకు పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ప్రతిపక్ష నేతగా రితబ్రతా బెనర్జీనే కొనసాగుతారని స్పష్టం చేసింది.

## కొత్త డార్క్ వెబ్‌గా టెలిగ్రామ్ యాప్..!

మొదటి తరువాయి

ఆశ్రయించింది. ఈ కేసు విచారణలో భాగంగా కేంద్రం గురువారం అఫిడవిట్ దాఖలు చేసింది. నీట్ యూజీ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారం దేశవ్యాప్తంగా దుమారం లేపిన నేపథ్యంలో.. జూన్ 21న రీటెస్ట్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అయితే, ఈ పరీక్షకు సంబంధించిన కొన్ని ముఠాలు టెలిగ్రామ్ వేదికగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ ఇటీవల దీనిపై కేంద్రం తాత్కాలిక నిషేధం విధించింది. ప్రశ్నపత్రాల లీకేజీ, తప్పుడు వార్తల వ్యాప్తిని నివారించేందుకు, మోసపూరిత నెట్‌వర్క్‌లను అరికట్టడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రం తెలిపింది. జూన్ 22 వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని వెల్లడించింది.
ఈ సందర్భంగా క్రిమినల్ నెట్‌వర్క్‌లు, అతివాద ముఠాలు, సైబర్ నేరగాళ్లు ఈ యాప్‌ను దుర్వినియోగం చేస్తున్న తీరును కేంద్రం అందులో వివరించింది. గోప్యతకు సంబంధించి టెలిగ్రామ్‌లో ఉన్న అధునాతన ఫీచర్లు క్రిమినల్ నెట్‌వర్క్‌లను ఎక్కువగా ఆకర్షిస్తున్నాయని పేర్కొంది. ఇందులోని ప్రైవసీ సెట్టింగ్‌లతో యూజర్లు తమ టెలిగ్రామ్ ఐడీలు, ఫోన్ నంబర్లు వంటి గుర్తింపు వివరాలను దాచిపెట్టేందుకు వీలు లభిస్తోంది. దీనివల్ల అసలు వ్యక్తులు ఎవరో గుర్తించడం దర్యాప్తు అధికారులకు కష్టంగా మారుతోంది. ఈ ఫీచర్ల వల్లే నేరగాళ్లు ఈ యాప్‌ను దుర్వినియోగం చేసి మాదకద్రవ్యాల అక్రమ రవాణా, దోపిడీ, ఉగ్రదాడులు, మోసాలు వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. ఇది కొత్త డార్క్ వెబ్‌గా మారింది. క్రిమినల్స్ డార్క్ వెబ్ లింక్‌లతో పరస్పరం అనుసంధానం చేసుకుంటున్నారు. దీంతో అధికారులు వారిని ట్రాక్ చేయలేక పోతున్నారని కేంద్రం తమ అఫిడవిట్‌లో ఆరోపించింది. ఇక, హింసాత్మక, తీవ్రవాదం, ఉగ్రవాద సంస్థలకు సంబంధించిన కంటెంట్‌ను ప్రచారం చేయడానికి టెలిగ్రామ్ గ్రూపులు, ఛానెళ్లను ఉపయోగిస్తున్నారని కేంద్రం ఆందోళన వ్యక్తం చేసింది. దీనివల్ల తప్పుడు సమాచారం వేగంగా వ్యాప్తి చెందుతోందని, ఫలితంగా శాంతిభద్రతలకు భంగం వాటిల్లుతోందని ఆరోపించింది. పిల్లలపై లైంగిక దాడుల వంటి దృశ్యాలను ఈ యాప్ గ్రూప్‌ల్లో విపరీతంగా షేర్ చేస్తున్నట్లు తెలిపింది. సైబర్ నేరగాళ్లు ఈ వేదికపై నకిలీ ఖాతాలను సృష్టించి.. ఆర్థిక మోసాలకు పాల్పడుతున్నారని మండిపడింది. ఈ మెసేజింగ్ ఎ÷-లాట్‌ఫామ్ దుర్వినియోగంపై ఇటీవలి కాలంలో నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌కు ఫిర్యాదులు పెరిగినట్లు పేర్కొంది.

## యూఏఈలో 15 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధం..!

మొదటి తరువాయి

12 నెలల గడువు విధించింది. దశల వారీగా ఈ రూల్స్‌ను అమల్లోకి తీసుకురానున్నట్లు తెలిపింది. 2024 నాటి గణాంకాల ప్రకారం.. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో పిల్లలు సగటున రోజుకు 3 గంటలపాటు సామాజిక మాధ్యమాల్లో గడుపుతున్నారని సర్వేల్లో తేలింది. చిన్నారుల సోషల్ మీడియా వినియోగంపై నియంత్రణ తీసుకొచ్చిన తొలి దేశంగా ఆస్ట్రేలియా నిలిచింది. ఆ తర్వాత యూకే, మలేసియా లాంటి దేశాలు కూడా ఈ తరహా నిబంధనలను అమల్లోకి తీసుకొచ్చాయి.

# అమెరికాపై విజయం సాధించాం

-ప్రకటించిన ఇరాన్
-ఫ్రాన్స్‌లో ట్రంప్-పెజెష్కియాన్ ఒప్పందం
-ట్రంప్ సంతకమే అమెరికా లొంగుబాటుకు సాక్ష్యం
-హోర్ముజ్ జలసంధిపై ఇరాన్‌దే సర్వాధికారం
-ఇజ్రాయెల్ దాడులు ఆపకుంటే ఉల్లంఘనే!
-తుది నిర్ణయానికి 60 రోజుల గడువు

**టెహ్రాన్:**
ఇరాన్‌తో యుద్ధానికి ముగింపు పలుకుతూ ఫ్రాన్స్‌లో జరిగిన కార్యక్రమంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఓ ఒప్పందంపై సంతకం చేసిన విషయం తెలిసిందే. 14 పాయింట్ల డాక్యుమెంట్‌పై ట్రంప్‌తో పాటు ఇరానీ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ డిజిటల్ సంతకాలు చేశారు. అయితే ఆ ఒప్పందం తక్షణమే అమలులోకి వచ్చినట్లు పాకిస్థానీ మీడియేటర్లు వెల్లడించారు. ఇక ట్రంప్ సంతకం చేసిన ఆ ఒప్పందంపై ఇరాన్ కీలక ప్రకటన చేసింది. అమెరికాపై తాము దౌత్యపరమైన విజయాన్ని సాధించామని ఇరాన్ అధికారులు పేర్కొన్నారు. అమెరికా తన మిలిటరీ లక్ష్యాలను అందుకోలేకపోయిందని ఆ అధికారులు ఆరోపించారు. ఇరానీ పార్లమెంటరీ స్పీకర్,



అమెరికాతో చర్చల్లో పాల్గొన్న మొహమ్మద్ ఘలీబాఫ్(వీశీష్ట్రుఎఝఎ +ష్ఘుశ్రీఅఝట) మాట్లాడుతూ.. అమెరికా లొంగిపోయిందని చెప్పడానికి ట్రంప్ చేసిన ఒప్పంద సంతకమే సాక్ష్యమని తెలిపారు. ఆ అగ్రిమెంట్ అనేది అమెరికా వైఫల్యానికి ఆధారామన్నారు. ఇరానీ టీవీలకు ఇంటర్వ్యూ ఇచ్చిన ఘలీబాఫ్ మాట్లాడుతూ.. ప్రజలు ఆ అగ్రిమెంట్‌ను పరిశీలించి, దానిపై నిర్ణయాన్ని అంచనా వేస్తారన్నారు. హోర్ముజ్ జలసంధి మళ్లీ సాధారణ పరిస్థితులకు రాదు అని గట్టిగా చెబుతున్నానని ఘలీబాఫ్ అన్నారు. హోర్ముజ్‌పై సార్వభౌమాధికారం ఇరాన్‌కు ఉందని ఆయన అన్నారు. తాము చేసే సేవలకు ఫీజు తీసుకుంటామని కూడా ఘలీబాఫ్ అన్నారు. ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ భాగేహి మాట్లాడుతూ హోర్ముజ్ జలసంధి పునరుద్ధరణ కోసం నియమావళిని రూపొందిస్తామన్నారు. దీని కోసం ఒప్పందంలో భాగంగా ఒమన్‌తో చర్చలు జరుపుతామన్నారు. ఒకవేళ లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు ఆపకుంటే, అప్పుడు ఒప్పందాన్ని ఉల్లంఘించినట్లుగా భావిస్తామన్నారు. వాస్తవానికి ట్రంప్ చేసిన శాంతి ఒప్పందం సంతకం .. తుది ఒప్పందం కాదు. ఆ రెండు దేశాల మధ్య ఉన్న వివిధ అంశాలపై చర్చించేందుకు మరో 60 రోజుల పాటు గడువు ఇవ్వనున్నారు. ఇరాన్ అణ్వాయుధాలు, ఆంక్షల సడలింపు, ఆస్తులను రిలీజ్ చేయడం, హోర్ముజ్ భవిష్యత్తుపై రాబోయే 60 రోజుల్లో నిర్ణయాలు తీసుకోనున్నారు. ఆ తర్వాత ఆ ఒప్పందానికి ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ఆమోదం ఇస్తుంది. అంతర్జాతీయ అటామిక్ ఎనర్జీ కనుసన్నల్లోనే అణ్వస్త్రాలను నిర్వీర్యం చేయనున్నారు.

# ప్రభుత్వ భూముల కబ్జా నిరోధానికే హైడ్రా

మొదటి తరువాయి

వ్యక్తం చేశారు. గురువారం గుర్రంగూడ ఎకో పార్క్‌లో వన మహోత్సవం కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. హరితనిధి ద్వారా నాగలింగం మొక్కను ముఖ్యమంత్రి నాటారు. రోబోటిక్ ఏనుగును ఆవిష్కరించారు. ఈ క్రమంలో గుర్రంగూడ ఎకో పార్క్ నమూనాను అటవీ అధికారులు.. సీఎంకి వివరించారు. ఎకో పార్క్‌లో రూ.35.50 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గుర్రంగూడ రిజర్వ్ ఫారెస్ట్‌లో రూ.17.84 కోట్లతో అభివృద్ధి పనులని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. 2018లో కొందరి కుట్ర వల్ల కొడంగల్‌లో ఓడిపోయానని చెప్పుకొచ్చారు. ఇక తాను ఏమీ చేయలేనని కొందరు భావించారని అన్నారు. మల్కాజ్‌గిరి ప్రజలు తనను ఎంపీగా గెలిపించారని తెలిపారు. ప్రశ్నించే గొంతు ఉండాలని నాడు ఎంపీగా తనను గెలిపించారని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. తనను ఓడించాలని కొందరు ఎన్నో కుట్రలు పన్నారని ధ్వజమెత్తారు. ఇక్కడి ప్రజల అభిమానమే తనను ముఖ్యమంత్రిగా నిలబెట్టిందని వివరించారు. ఎల్బీనగర్ ప్రజలు తనకు 30 వేలకుపైగా ఓట్ల మెజారిటీ ఇచ్చారని అన్నారు. తన సొంతూరు కొండారెడ్డిపల్లి లాంటిదే తనకు ఎల్బీనగర్ అని అభివర్ణించారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఎల్బీనగర్ అభివృద్ధిని పట్టించుకోలేదని మండిపడ్డారు. సీఎంగా ఎల్బీనగర్ సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని మాటిచ్చారు. రంగారెడ్డి జిల్లాకు అన్నివిధాలా అండగా నిలుస్తున్నామని స్పష్టం చేశారు. కోహెడలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మించామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కాలుష్య కోరల్లో చిక్కుకుని ఢిల్లీ ప్రజలు బాధపడుతున్నారని సీఎం వ్యాఖ్యానించారు. మన హైదరాబాద్‌కు అలాంటి పరిస్థితి రావొద్దనే మొక్కల పెంపకాన్ని ప్రోత్సాహిస్తున్నామని వివరించారు. మూసీ పునరుజ్జీవం చేస్తామంటే కొందరు అడ్డుపడుతున్నారని ఆగ్రహించారు. మూసీ ఒడ్డున నివసిస్తున్న ప్రజలను తరలించి.. అభివృద్ధి చేస్తామంటే కొందరు మోకాలడ్డుతున్నారని మండిపడ్డారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీకి ప్రణాళికలు సిద్ధం చేశామని స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీ కడతామంటే మళ్లీ ఫార్మా కంపెనీలు తెస్తామంటున్నారని చెప్పుకొచ్చారు. ఫ్యూచర్ లేనివాళ్లు ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తామంటున్నారని దుయ్యబట్టారు. ముందు సిద్దిపేట గెలిచిరండి.. ఆ తర్వాత రద్దుపై మాట్లాడదామని హితవు పలికారు. 60 శాతం గ్రీనరీ పెంచుతామంటే కేసులు వేశారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరేమనుకున్నా మూసీ నది ప్రక్షాళన చేసి తీరుతామని రేవంత్‌రెడ్డి అన్నారు. గండిపేట నుంచి గౌరెల్లి వరకు 55 కి.మీ మేర ఈ పనులు చేపడతామని చెప్పారు. సబర్మతి, గంగా రివర్‌ఫ్రంట్‌ల కంటే మెరుగ్గా అంతర్జాతీయ స్థాయిలో దీన్ని తీర్చిదిద్దుతామన్నారు. కాలుష్య రహిత వాతావరణం ప్రజలకు ఇవ్వాలని ప్రయత్నిస్తున్నాం. నగర అవసరాల కోసం 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నాం. ఫ్యూచర్ లేని నేతలు ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని చెబుతున్నారు. వాళ్ల ఫ్యూచర్‌ను ప్రజలు నిర్ణయిస్తే.. ఫాంహౌస్‌కు పరిమితమయ్యారు. ఫ్యూచర్‌సిటీని రద్దు చేస్తానన్న ఆయన ఈసారి సిద్దిపేటలో గెలవరు. కొందరు ఎన్జీటీలో కేసులు వేస్తున్నారు. మూసీలో కాలుష్యం కంటే.. కల్వకుంట్ల వాళ్ల కడుపులో కాలుష్యమే ఎక్కువ. ఎవరు అడ్డుపడినా అంతర్జాతీయస్థాయిలో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించి తీరుతాం అని అన్నారు. కేసీఆర్ ఫ్యామిలీపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. గుర్రంగూడలో జరిగిన ఈ కార్యక్రమంలో పలు అభివృద్ధి పనులను వర్చువల్ గా ప్రారంభించారు సీఎం రేవంత్. మూసీ పునరుజ్జీవం చేస్తామంటే అడ్డుపడుతున్నారని.. మూసీలో ఉండే కాలుష్యం కంటే కల్వకుంట్లోళ్ల కడుపులో విషం ఎక్కువని అన్నారు. మూసీ పునరుజ్జీవం వద్దంటున్న సుధీర్ రెడ్డి గతంలో మూసీ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఎలా తీసుకున్నారని ప్రశ్నించారు. భూకబ్జాలతో ప్రజలకు సమస్య రావొద్దని హైడ్రా తెచ్చామని... హైడ్రాను భూతంలా చూపిస్తున్నారని మండిపడ్డారు. హైడ్రా పేదల జోలికి వెళ్ళదని.. కబ్జాదారుల భరతం పడుతుందని అన్నారు. ఢిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకొని ప్రజలు ఇబ్బంది పడుతున్నారని.. మన హైదరాబాద్ కు ఆ పరిస్థితి రావొద్దని మొక్కల పెంపకం చేపట్టామని అన్నారు.

# మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

మొదటి తరువాయి

పెద్ద ఎత్తున 'ముషాయిరా' (కవి సమ్మేళనాలు) నిర్వహించనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఈ కార్యక్రమం నిర్వాహణకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.
దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలను అన్ని రకాల ఆధునిక హంగులు, వసతులతో నిర్మిస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 20 రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం పూర్తయి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయని, మరో 17 పాఠశాలలు నిర్మాణ దశలో ఉన్నాయని అధికారులు ఈ సందర్భంగా వివరించారు. దీనిపై భట్టి విక్రమార్క స్పందిస్తూ... అసంపూర్తిగా మిగిలిపోయిన మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల భవనాల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. పనులు ఎక్కడా ఆగకుండా ఒక నిర్ణీత టైమ్ క్యాలెండర్‌ను రూపొందించుకుని, దాని ప్రకారమే పనులు పూర్తయ్యేలా పర్యవేక్షణ చేయాలని, మిగిలిన 17 పాఠశాల భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మైనార్టీ యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించేందుకు మరియు వారిని ఆర్థికంగా నిలబెట్టడానికి రాజీవ్ యువ వికాసం' పథకం ద్వారా పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు చేయడానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. క్రిస్టియన్ మైనార్టీల సంక్షేమం కొరకు ప్రత్యేకంగా రూ. 50 కోట్లు ఖర్చు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ నిధులను క్రిస్టియన్ మైనార్టీ యువత స్వయం ఉపాధి రంగంలో రాణించడానికి తగిన ఆర్థిక ప్రోత్సాహం అందించడానికి కేటాయిస్తామన్నారు. మైనార్టీ సంస్థలకు సంబంధించిన విలువైన వక్ఫ్ మరియు ఇతర భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడేందుకు తగిన చట్టపరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే, మైనార్టీల స్మశాన వాటికల చుట్టూ ప్రహరీ గోడల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఇందుకోసం తక్షణమే ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. ముస్లిం జనాభా ఎక్కువగా ఉన్న జిల్లా, డివిజన్ కేంద్రాల్లో స్మశాన వాటికల ఏర్పాటుకు అవసరమైన స్థలాలను సేకరించి కేటాయించాల్సిందిగా జిల్లా కలెక్టర్లకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేయనున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. హైదరాబాద్ నగరంలో జరగబోయే మొహర్రం వేడుకల సందర్భంగా, 9వ రోజున నిర్వహించే ప్రత్యేక కార్యక్రమానికి హాజరుకావాల్సిందిగా మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్ కోరగా.. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించి, తప్పకుండా హాజరవుతానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ప్లానింగ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ గౌరవ ఉప్పల్, ఫైనాన్స్ సెక్రటరీ సిక్తా పట్నాయక్, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా, మైనార్టీ ÷నాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కోత్వాల్ ఉన్నారు.

# వానాకాలం సాగుకు రైతులకు అండగా ప్రభుత్వం

మొదటి తరువాయి

కాలంలో విడగొట్టి, ప్రతి సీజన్‌కు ఎకరాకు రూ. 6,000 చొప్పున నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తోంది. మరోవైపు.. 23వ ప్రధాన మంత్రి కిసాన్ యోజన పథకం సంబంధిత నిధులను కేంద్రం ఈ నెల 20న విడుదల చేయనుంది. పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ జిల్లాలోని తారకేశ్వర్‌లో జరిగే కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ నిధులను విడుదల చేయనున్నారు. దీంతో ఒక్కో రైతు ఖాతాలో రూ. 2 వేలు చొప్పున నగదు జమ కానుంది. దీంతో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు 10 రోజుల తేడాతో రైతుల ఖాతాల్లో నగదు జమ చేయనున్నాయి. సచివాలయంలో మంత్రులతో ప్రత్యేకంగా నిర్వహించిన సమావేశంలో పలు అంశాలపై సీఎం చర్చించారు. హైదరాబాద్ మెట్రో రైలు, ధాన్యం కొనుగోళ్లు, వీబీజీ రాంజీ పథకం, కేంద్ర ప్రభుత్వ వైఖరి తదితర అంశాలపై మంత్రులతో చర్చలు జరిపారు. వానాకాలం రైతు భరోసా నిధులు విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్నామని భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. జూన్ 30వ తేదీన మధిరలో రైతు సమ్మేళనం పేరిట నిర్వహించే బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధులు విడుదల చేస్తారని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్ల సమావేశంలో వివరించారు. ఏడు రకాల సన్నాలకు బోనస్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. మార్కెట్లో వాటికి ఉన్న డిమాండ్ మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. మన రాష్ట్రం నుంచి కేంద్రం తక్కువ ధాన్యం సేకరించడంపై ఈ సమావేశంలో ఆందోళన వ్యక్తమైందని పేర్కొన్నారు. మొత్తం ధాన్యం కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా కేంద్రాన్ని డిమాండ్ చేశామని తెలిపారు. కేంద్రం కనీస మద్దతు ధర ఇచ్చి కొనే ధాన్యాన్ని మాత్రమే తెలంగాణ కొనాలని నిర్ణయించామన్నారు. ఎరువుల కోటాను వెంటనే విడుదల చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఇదే అంశంపై పలుమార్లు కేంద్రానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖలు రాశారని గుర్తు చేశారు. త్వరలో ఢిల్లీకి వెళ్లి ఆయా అంశాలను కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని నిర్ణయించామన్నారు. రామగుండంలో తయారయ్యే యూరియాలో అత్యధిక శాతాన్ని తెలంగాణకే కేటాయించాలని కేంద్రానికి స్పష్టం చేశారు. అలాగే హైదరాబాద్ మెట్రో విస్తరణకు కూడా సహకరించాలని కేంద్రాన్ని కోరారు. అందుకు మెట్రో రెండో దశకు అనుమతి ఇవ్వాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఐఆర్‌ఎఫ్‌సీ నుంచి రావాల్సిన రుణాన్ని వెంటనే విడుదల చేయించాలని కేంద్రాన్ని కోరుతున్నట్లు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి అడ్డంకులు లేకుండా ప్రాజెక్టుల అనుమతులు ఇప్పించడానికి కలిసి రావాలని బీజేపీ ఎంపీలకు ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ పిలుపునిచ్చారు. ఇకపై డిజిటల్ క్యాబినెట్ నిర్వహిస్తామని పేర్కొన్నారు.

## బంగాళాఖాతంలోకి పాకిస్థాన్ సబ్‌మెరైన్..!

మొదటి తరువాయి

1971 యుద్ధంలో భారత్ చేతిలో ఘోర పరాజయం తర్వాత బంగాళాఖాతంలో పాకిస్థాన్ సైనిక ఉనికి పూర్తిగా లేకుండా పోయింది. అయితే చైనాలో తయారైన మొదటి హ్యాంగర్ జలాంతర్గామి గత వారం కరాచీ నౌకాదళ స్థావరానికి చేరుకోవడంతో.. దాని సాయంతో హిందూ మహాసముద్రంలో తమ పరిధిని విస్తరించుకోవచ్చని పాక్ భావిస్తున్నది. శ్రీలంకలోని కొలంబో ఓడరేవుకు వచ్చిన ఒక పాకిస్థాన్ యుద్ధ నౌక వేదికగా అక్కడి కమాండర్ ఒమర్ ఫారూఖ్ ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. చైనాతో కుదుర్చుకున్న భారీ రక్షణ ఒప్పందంలో భాగంగా పాకిస్థాన్ మొత్తం ఎనిమిది హ్యాంగర్ క్లాస్ జలాంతర్గాములను కొనుగోలు చేస్తోంది. వీటిలో నాలుగు చైనాలో తయారు కానుండగా.. మిగిలిన నాలుగింటిని కరాచీలోనే నిర్మిస్తారు. ఈ జలాంతర్గాములలో శత్రువుల రాడార్లకు చిక్కకుండా ఎక్కువ రోజులపాటు సముద్రం లోపలే మునిగి ఉండేలా గాలితో సంబంధం లేని అత్యాధునిక చోదక సాంకేతికతను ఉపయోగించారు. ఇవి తమ నౌకాదళ బలాన్ని పూర్తిగా మార్చేస్తాయని పాకిస్థాన్ అధికారులు ధీమా వ్యక్తంచేస్తున్నారు. బంగాళాఖాతంలో విశాఖపట్నం వేదికగా ఉన్న భారత తూర్పు నౌకాదళ స్థావరానికి, ప్రధాన వాణిజ్య సముద్ర మార్గాలకు ఈ పరిణామం సవాలుగా మారే ప్రమాదం ఉంది. పైగా ఇటీవల బంగ్లాదేశ్, పాకిస్థాన్ దేశాల మధ్య నేరుగా విమాన సర్వీసులు, వాణిజ్యం, సైనిక బంధాలు బలపడటం కూడా ఈ వ్యూహానికి కలిసి వస్తోంది. అయితే భారత్ ఇప్పటికే బంగాళాఖాతంలో అణు జలాంతర్గాములు, విమాన వాహక నౌకలతో అత్యంత శక్తిమంతమైన ఉనికిని కలిగి ఉంది. అండమాన్ నికోబార్ దీవులలో కూడా భారత్ తన రక్షణ సామర్థ్యాలను నిరంతరం పెంచుకుంటూనే ఉంది.

## పవన్ కల్యాణ్‌పై ఎందుకు కేసు పెట్టలేదు..?

మొదటి తరువాయి

దాడి చేస్తున్నారని ఆరోపించారు. ఉద్యమానికి అండగా నిలిచిన కరీంనగర్‌లో తెలంగాణ తల్లి విగ్రహం లేకపోవడం ప్రజల త్యాగాలను అవమాన పరిచినట్లేనని కవిత అన్నారు. ఇకపోతే మాజీమంత్రి కేటీఆర్‌పై కల్వకుంట్ల కవిత షాకింగ్ కామెంట్స్ చేశారు. కేటీఆర్ సిరిసిల్లాకు వీకెండ్‌లో వచ్చి వెళ్లిపోతారని ఎద్దేవా చేశారు. సిరిసిల్లలో కవిత పర్యటించి. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ సర్కార్ రైతన్నల నడ్డి విరిస్తే కేటీఆర్ ఎందుకు మాట్లాడట్లేదని ప్రశ్నించారు. సిరిసిల్లలో సెస్ ఆగమాగం అయితే కేటీఆర్ ఎందుకు పట్టించుకోలేదని నిలదీశారు. రైతు డిస్కంలపై ఇప్పటి వరకు కేటీఆర్ ఎందుకు నోరెత్తలేదని కవిత ప్రశ్నల వర్షం కురిపించారు. రైతు డిస్కం కావాలో, వద్దో ఆయన ఎందుకు చెప్పలేదని నిలదీశారు. నేరెళ్లలో అక్రమ ఇసుక సంపాదన కోసం దళితులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారని ధ్వజమెత్తారు. నేరెళ్ల బాధితులకు ఇప్పటి వరకు ఎలాంటి న్యాయం జరగలేదని చెప్పుకొచ్చారు. నేరెళ్ల ఇసుక బాధితుల తరపున కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. కార్పొరేటర్‌గా వచ్చి.. నేరెళ్ల బాధితుల ఓట్లతో బండి సంజయ్ కేంద్రమంత్రి అయ్యారని కవిత పేర్కొన్నారు.

## సంపాదకీయం

# ఇరాన్ దెబ్బకు దిగొచ్చిన ట్రంప్!



నా మాటే శాసనం' అన్న బాహుబలి సినిమాలోని శివగామి మాదిరి, తాను చెప్పిందే జరగాలని పట్టుబట్టిన అమెరికా అధినేత డోనాల్డ్ ట్రంప్ ఇరాన్ దెబ్బకు దిగిరాక తప్పలేదు. ముసాయిదా జిరాక్స్ కాపీల మీద సంతకాలు చేసినట్లుగా ఇరాన్‌తో కుదిరిన ఒప్పందంపై పారిస్‌లో ట్రంప్ సంతకాలు చేశాడు. అదే మాదిరి టెహరాన్‌లో ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజాషికియన్ ఆ ప్రక్రియను పూర్తి చేయటంతో ముందుగానే ప్రకటించినట్లుగా శుక్రవారంనాడు అధికారికంగా అసలైన పత్రాలపై రెండుదేశాల ప్రతినిధులు సంతకాలు చేస్తారు! అరవై రోజుల తరువాత తుది ఒప్పందం ఖరారు అవుతుంది. ఒకవేళ ఆ తరువాత కలతలు తలెత్తితే అన్న ప్రశ్న ఎలాగూ ఉంటుంది. అలాంటిది జరగకూడదని యావత్ ప్రపంచంతో పాటు "నవతెలంగాణా" కూడా కోరుకుంటోంది.

అసలైన సినిమాను శుక్రవారం తరువాతే చూస్తాం. నువ్వది చేస్తే నేనిది చేస్తా అన్నట్లుగా అరవై రోజుల్లో జరగాల్సిన అంశాల మీద ఇరుపక్షాలూ కన్నేసి ఉంచు తాయి. ఒప్పందం మీద ఇరు దేశాల ప్రతినిధులు ముందుగానే సంతకాలు చేసిన తరువాత హోర్ముజ్ జలసంధిలో నౌకలు స్వేచ్ఛగా అటూ ఇటూ తిరగటం ప్రారంభమైంది. అయితే ఎలక్ట్రానిక్ పద్ధతిలో ట్రంప్ సంతకాలు చేసిన తరువాత కూడా బుధవారం నాడు ఇజ్రాయిల్ మిలిటరీ లెబనాన్‌లో దాడులను కొనసాగించింది. ఒప్పందం ప్రకారం అవి కూడా నిలిచిపోవాలి. ఇజ్రాయిల్ ఉల్లంఘిస్తే పరిస్థితి ఏమిటన్నది ప్రశ్నార్ధకమే. ఏప్రిల్ పదకొండున ప్రారంభమైన చర్చల ప్రక్రియ తొలి ఘట్టానికి గుర్తుగా తాజా ఒప్పందానికి " అమెరికా సంయుక్త రాష్ట్రాలు మరియు ఇరాన్ ఇస్లామిక్ రిపబ్లిక్ మధ్య కుదిరిన ఇస్లామాబాద్ అవగాహన ఒప్పందం" పేరు పెట్టారు. బుధవారం నాడు అమెరికా ఈ పత్రాన్ని బహిరంగంగా విడుదల చేసి మీడియాలో వచ్చిన వార్తలకు తెరదించింది. ఈ సందర్భంగా కూడా ఇరాన్ వ్యవహారం మంచిగా లేకపోతే అని అధికారులు దురహం కారాన్ని ప్రదర్శించారు. ఒప్పందంలో పద్నాలుగు అంశాలున్నాయి. లెబనాన్‌తో సహా అని ప్రాంతాలు, మిత్రులపై పరస్పర దాడులను నిలిపి వేయాలి. దేశాల సమగ్రత, సర్వసత్తాకతకు భంగం కలిగించకూడదు. అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోకూడదు. హోర్ముజ్ జలసంధి దిగ్బం ధనాన్ని అమెరికా ఎత్తివేస్తుంది. నౌకల సురక్షిత రవాణాకు ఇరాన్ జవాబు దారీగా ఉంటుంది. అరవై రోజుల వరకు వాణిజ్య నౌకలపై ఎలాంటి దారి సుంకం వసూలు చేయకూడదు. మిలిటరీ, సాంకేతిక ఆటంకాలన్నింటినీ తొలగిస్తుంది. ఆ ప్రాంత రవాణా నిర్వహణ భవిష్యత్ గురించి సంబంధిత దేశాలన్నిం టితో ఇరాన్ సంప్రదింపులు జరుపుతుంది. పరస్పర ఆమోదంతో ఇరాన్ పునరుద్దరణ, ఆర్థికవృద్ధికిగాను అమెరికా ప్రాంతీయ భాగస్వా ములతో కలసి 300 బిలియన్ డాలర్ల పథకాన్ని అమలు జరపాలి. అవసరమైన అనుమతులు, ఇతర ఆటంకా లన్నింటినీ అమెరికా అరవై రోజుల్లో ఖరారు చేయాలి. ఇరాన్‌పై అన్ని రకాల ఆంక్షలను ఎత్తివేయాలి. అణ్వాయుధాల సేకరణ లేదా అభివృద్ధిని ఇరాన్ చేపట్టకూడదు. ఇప్పటికే శుద్ధి చేసిన యురేనియంపై పరస్పర ఆమోదంతో ఒక యంత్రాంగ ఏర్పాటు, ఒప్పందానికి రావాలి. అంతిమ నిర్ణయం జరిగే వరకు ఇరాన్ అణుకార్యక్రమంపై యథాతథ స్థితిని కొనసాగించాలి. స్తంభింపచేసిన ఇరాన్ నిధులు, ఆస్తులన్నింటినీ విడుదల చేయాలి. అంతిమ ఒప్పందానికి భద్రతా మండలి ఆమోదంతో ఇరుపక్షాలూ కట్టుబడి ఉండాలి. ఈ ఒప్పంద అంశాలను చూసినపుడు ఇరాన్ తొలి నుంచీ చెబుతున్నవే మొత్తంగా ఉన్నాయి. కీలకమైన అణ్వాయుధాల తయారీ చేపట్టబోమని 1968లో ఇరాన్ అంగీకరించిన అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒప్పందానికి ఇంకా కట్టుబడే ఉంది తప్ప వైదొలగలేదు. కనుక వాటిని తయారు చేయబోమని చెప్పటం అమెరికా సాధించిన విజయమూ కాదు, టెహరాన్‌కు పరాజయమూ కాదు. తమ మీద విధించిన అక్రమ ఆంక్షలకు ప్రతిగా అణు కార్యక్రమం చేపట్టాల్సి వచ్చిందని ఇరాన్ నాయకత్వం తొలినుంచీ చెబుతోంది. వాటిని తొలగించేందుకు వాషింగ్టన్ అంగీకరించింది కనుక ఇప్పుడు ఎలాంటి వివాదమూ లేదు. 2015లో అమెరికా ఇలాంటి అంశాలతోనే ఒప్పందం చేసుకొని 2018లో ఏకపక్షంగా వైదొలిగి కొత్త ఆంక్షలు ప్రకటించింది గనుక రెండు దేశాల మధ్య వివాదం తలెత్తింది. గత రెండున్నరేండ్లుగా ఇరాన్, గాజా, లెబనాన్‌ల మీద దాడులు చేస్తూ సాధించిందేమిటని నెతన్యాహును ఇప్పుడు ఇజ్రాయిలీలు ప్రశ్నిస్తున్నారు. అమెరికా నిర్దేశించిన దానికి తాన తందాన అంటూ ఇజ్రాయిల్ ప్రమేయం లేకుండానే ఒప్పందం కుదిరిందంటూ ధ్వజమెత్తుతున్నారు. రేపటి నుంచి డోనాల్డ్ ట్రంప్‌కూ అదే పరిస్థితి ఎదురుకానుంది. దాడుల ప్రారంభంలో అతగాడు చెప్పిన లక్ష్యాలలో ఒక్కటీ నెరవేరలేదు. తాము యుద్ధం ద్వారా కంటే దౌత్యపద్ధతుల్లోనే ఎక్కువ సాధించామని ఇరాన్ వ్యాఖ్యానించింది. పైకి చెప్పుకోలేని చోట ఇరాన్ కొట్టిన దెబ్బలకు ట్రంప్, నెతన్యాహు పరువు పోగొట్టుకున్నారు. స్నేహితులకు దూరమయ్యారు, సమర్ధించిన గల్ఫ్‌దేశాలు కూడా తీవ్ర అసంతృప్తితో ఉన్నాయి. అక్టోబరులో జరిగే ఇజ్రాయిల్, నవంబరులో జరగనున్న అమెరికా పార్లమెంటు మధ్యంతర ఎన్నికల్లో రెండుదేశాల అధికార పక్షాలకు అగ్నిపరీక్ష ఎదురుకానుంది.

# సైబర్ సెక్యూరిటీ అవగాహన సదస్సు పోస్టర్ విడుదల




**కరీంనగర్, జూన్ 18( మహా ప్రభ)** స్కిల్‌ఫోర్జ్ అకాడమీ ఆధ్వర్యంలో జూన్ 20న గణేష్‌నగర్ అదితి బ్యాంక్వెట్ హాల్‌లో జరగనున్న సైబర్ సెక్యూరిటీ అవగాహన సదస్సు పోస్టర్‌ను టీఎన్జీఓస్ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిజిటల్ యుగంలో సైబర్ నేరాల నుంచి రక్షణ పొందాలంటే అవగాహన అత్యవసరమని, ఓటీపీలు, ఫేక్ లింకులు, డిజిటల్ చెల్లింపుల మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఒక్క క్లిక్ చేసే ముందు ఒక్కసారి ఆలోచించాలి అనే అలవాటు ప్రతి ఒక్కరికి అవసరమని పేర్కొన్నారు. ఈ ఉచిత సదస్సుకు యువత, ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ముప్పిడి కిరణ్ కుమార్, రాగి శ్రీనివాస్, సర్దార్, ఆర్మీందర్ సింగ్, రాజేష్ భరద్వాజ్, కోట రామస్వామి, శంకరయ్య, జీవన్, జీనియస్ అకాడమీ చైర్మన్ అనూప్ నారాయణ, నరసయ్యతో పాటు వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు. సైబర్ మోసాలపై అవగాహనే ప్రధాన ఆయుధమని నిర్వాహకులు స్పష్టం చేశారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్



**హుస్నాబాద్, జూన్ 18( మహా ప్రభ)** జర్నలిస్టుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మహ్మద్ ఖుద్రత్ అలీ డిమాండ్ చేశారు. హైదరాబాద్ గన్‌పార్క్ వద్ద శాంతియుత నిరసన తెలుపుతున్న జర్నలిస్టులను అరెస్టు చేయడం అప్రజాస్వామిక చర్య అని ఆయన విమర్శించారు. ప్రజాస్వామ్యంలో నిరసన, ఆందోళన, సమ్మె హక్కులు ప్రాథమికమని, వాటిని అణచివేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఉచిత బీమా పథకం అమలు చేయాలని, 60 ఏళ్లు దాటిన వారికి పెన్షన్ ఇవ్వాలని, సంక్షేమ నిధికి రూ.100 కోట్లు కేటాయించాలని, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని, అర్హులైన వారికి అక్రిడిటేషన్ కార్డులు, గృహాలు మంజూరు చేయాలని, జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 100 శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మహ్మద్ ఖుద్రత్ అలీ డిమాండ్ చేశారు.

# ఘనంగా అమ్మ మాట అంగన్వాడి బాట



**కరీంనగర్, జూన్ 18( మహా ప్రభ)**

ఐసీడీఎస్ కరీంనగర్ అర్బన్ ప్రాజెక్ట్ కోతి రాంపూర్ సెక్టార్‌లోని గణేష్‌నగర్, ధోబివాడ అంగన్వాడీ కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా 57వ డివిజన్ కార్పొరేటర్ కొలిపాక రమ్యశ్రీ ముఖ్య అతిథిగా హాజరై పిల్లలు, గర్భిణీలు, బాలింతలు అంగన్వాడీ కేంద్రంలో అందించే సేవలను వినియోగించుకోవాలని సూచించారు. సూపర్వైజర్ ఎస్. అరుణ మాట్లాడుతూ ప్రాథమిక విద్యను ఆటపాటల ద్వారా నేర్పిస్తూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అంగన్వాడీలు పనిచేస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు బి. పద్మావతి, వనజ, బి. విజయ, బి. పద్మలత, పి. విజయ, ఏఎన్ఎం సుప్రియ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 15 మంది చిన్నారులకు కార్పొరేటర్ కొలిపాక రమ్యశ్రీ చేతుల మీదుగా అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ సేవలను వినియోగించుకొని పిల్లల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రులు చురుకుగా పాల్గొనాలని అధికారులు సూచించారు.

# నీరు విడుదల చేయకపోతే రైతు ఉద్యమం చేపడతాం



**కరీంనగర్ రూరల్, జూన్ 18( మహా ప్రభ):** కొత్తపల్లి మండలంలోని గ్రామాలకు వారం రోజుల్లోగా సాగునీరు అందించకపోతే రైతులతో కలిసి ఆచంపల్లి వద్ద మహాధర్నా చేపడతామని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హెచ్చరించారు. బద్దిపల్లి గ్రామంలో రైతుల ఆహ్వానం మేరకు పంట పొలాలు, చెరువులను పరిశీలించిన ఆయన మాట్లాడుతూ చుక్క వర్షం లేక బావులు ఎండిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీరు విడుదల చేస్తేనే పంటలు రక్షించబడతాయని తెలిపారు. గతంలో వరద కాలువ ద్వారా చెరువులను నింపి సాగునీరు అందించడంతో పాటు మత్స్యకారులకు ఆదాయం పెరిగిందని గుర్తుచేశారు. ప్రస్తుతం మేడిగడ్డ నుండి నీరు రాకపోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారని, వారం రోజుల్లోగా నీరు విడుదల చేయకపోతే రైతు ఉద్యమం తప్పదని హెచ్చరించారు. లెఫ్ట్ కెనాల్ పనులను పునరుద్ధరించి శ్రీరాములపల్లి గ్రామానికి కూడా సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. సాగునీరు అందించకపోతే రైతులతో కలిసి మహాధర్నా చేపడతామని గంగుల కమలాకర్ స్పష్టం చేశారు.

# గుడిసెలు లేని గ్రామాలే ప్రభుత్వం లక్ష్యం

**- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**



**తిమ్మాపూర్, జూన్ 18( మహా ప్రభ)**

గ్రామాల్లో గుడిసెలు లేకుండా పంచాయతీలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఎల్ఎండీ కాలనీలో తిమ్మాపూర్, మానకొండూర్, గన్నేరువరం మండలాలకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి పారదర్శకంగా ఇళ్ల మంజూరు జరుగుతోందని, పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ఇల్లు అనేది ప్రతి కుటుంబానికి భద్రత, ఆత్మవిశ్వాసం, సామాజిక గౌరవాన్ని కల్పిస్తుందని, అందుకే పేదల జీవితాల్లో వెలుగులు నింపేలా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెప్పారు. మొదటి విడుతలో ఇళ్ల నిర్మాణాలు చేపట్టని లబ్ధిదారులను తొలగించి, మిగితా అర్హులకు ఇళ్లు మంజూరు చేస్తున్నామని, త్వరలో రెండో విడుత జాబితా విడుదలవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు మల్హోత్రా, శ్రీనివాస్ రెడ్డి, వీవీ వరలక్ష్మి, తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బండారి రమేశ్, బొడ్డు సునిల్, మార్కెట్ కమిటీ చైర్మన్ మద్రి ఓదెలు యాదవ్, పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, ముస్కు ఉపేందర్ రెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, చింతల లక్ష్మారెడ్డి, గొట్టెముక్కుల సంపత్ రెడ్డి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, మాతంగి అనిల్, బుర్ర తిరుపతి గౌడ్, పొన్నాల సంపత్, ఎల్లారెడ్డి తోపాటు సర్పంచులు, గ్రామశాఖ అధ్యక్షులు పాల్గొన్నారు. పేదలందరికీ ఇళ్లు మంజూరు చేసి గుడిసెలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# నిరుపేద వధువు వివాహానికి కంట తిరుపతిరెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సాయం



**రామాయంపేట జూన్ 18 మహాప్రభ**

నిజాంపేట మండల్ నగరం తాండ్రకు చెందిన సునవత్ లాల్ కుమార్తె వివాహం జరిగింది. ఇవానికి టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు లేదా వధువుకు అందజేశారునియోజకవర్గ ఇన్చార్జి కంట తిరుపతి రెడ్డి గారు 5000 రూపాయలు .ఆర్థిక సాయాన్ని స్థానిక నేతల ద్వారా వధువుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుశీల ఉపసర్పంచ్ నాజం. వార్డు సభ్యులు సురేష్ బాబు భీమ్లా నాయక్, శంకర్ నాయక్, చింటూ, చిన్న శేఖర్, గణేష్ రవి ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది, అలాగే ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేయాలని అన్నివేళలా ఆ దేవుని కృపతో అతడు చల్లంగా ఉండాలని వారు దీవించారు

# ఆసుపత్రిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన..




శాసన సభ్యులు-- బాలునాయక్

**దేవరకొండ జూన్ 18( మహా ప్రభ)**
దేవరకొండ పట్టణంలో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ నిర్వహించిన మార్నింగ్ వాక్ విత్ పీపుల్"కార్యక్రమంలో భాగంగా 20వ వార్డులో విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి పున్న శైలజ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వార్డులోని స్థానిక సమస్యలను పరిశీలించి ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించారు. పర్యటనలో భాగంగా వార్డులో ఇళ్లులేని నిరుపేద కుటుంబాలకు వెంటనే ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అలాగే మురికి కాలువలు, చెత్త పేరుకుపోయిన ప్రాంతాలను పరిశీలించి వెంటనే శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. అనంతరం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నగరాభివృద్ధి నిధులతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శంకుస్థాపన చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులు, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు ఈ పనులు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కేవలం ఒక వార్డు మాత్రమే కాకుండా దేవరకొండ మున్సిపాలిటీ మొత్తం పరిశుభ్రంగా, అందంగా ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య వాతావరణం కల్పించడం తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి పున్న శైలజ వెంకటేశ్వర్లు , మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ , మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయం ముట్టడికి జర్నలిస్టుల యత్నం




-అడ్డుకున్న పోలీసులు గన్ పార్కు వద్ద అరెస్టులు



**హైదరాబాద్, జూన్ 18,(మహాప్రభ)**
రాష్ట్ర ప్రభుత్వ వివక్ష, నిర్లక్ష్య వైఖరికి నిరసనగా,తమ డిమాండ్ల సాధనకై గురువారం జర్నలిస్టులు "ఛలో హైదరాబాద్"కార్యక్రమం నిర్వహించారు. గన్ పార్క్ నుంచి సచివాలయం ముట్టడికి బయలుదేరిన జర్నలిస్టులను పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ఇచ్చిన "ఛలో హైదరాబాద్" పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల నుంచి తరలివచ్చిన జర్నలిస్టుల గన్ పార్క్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ వ్యవస్థాపక,రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య గన్ పార్క్ లోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద పూలు పెట్టి నివాళులర్పించారు.అనంతరం తెలంగాణ అమరవీరుల స్థూపానికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో పన్నెండేళ్ళుగా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా పాలకులు వివక్ష చూపుతున్నారని విమర్శించారు.తెలంగాణ కోసం తెలంగాణ జర్నలిస్టులు అన్న నినాదంతో తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన జర్నలిస్టులను పాలకులు చిన్నచూపు చూడడం దుర్మార్గమని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచినప్పటికీ, జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వం మొండి చేయి చూపుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. తెలంగాణలో అనేక చిన్న, మధ్య తరహా పత్రికలు మూతపడే పరిస్థితి ఏర్పడిందని, రెండున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం అడ్వర్టైజ్మెంట్స్ బిల్స్ ఇవడంలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్స్ వెంటనే ఇవ్వాలని, ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు అక్రెడిటేషన్ కార్డుతో పాటు హెల్త్ కార్డు ఇవ్వాలని, గ్రేటర్ హైదరాబాద్ తో సహా రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్లస్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్ఎన్ఐ, పీఆర్జీఐ రిజిస్ట్రేషన్ తో రెగ్యులారిటీ ఉన్న పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలని, జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లు, కళాశాలల్లో ఉచిత విద్యను అందించాలని, కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రతి జర్నలిస్టుకు ఉచిత బీమా పథకం ఏర్పాటు చేయాలని, 60 సంవత్సరాలు దాటిన జర్నలిస్టులకు పెన్షన్లు ఇవ్వాలని, జర్నలిస్టుల సంక్షేమానికి బడ్జెట్ లో రూ.100 కోట్లు కేటాయించాలని, జర్నలిస్టుకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన అనేక మంది జర్నలిస్టులు పాల్గొని ప్లకార్డులతో నినదించారు. అనంతరం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించగా పోలీసులు వారిని అడ్డుకొని అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారిని పంజాగుట్ట పోలీస్ స్టేషన్,ఆసిఫ్ నగర్ పోలీస్ స్టేషన్ లకు తరలించారు. జర్నలిస్టుల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం నెరవేర్చకపోతే రాబోయే కాలంలో గత ప్రభుత్వాని పట్టిన గతే ఈ ప్రజా ప్రభుత్వానికీ పడుతుందని మామిడి సోమయ్య హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కో-కన్వీనర్లు బండి విజయ్ కుమార్, యాదగిరి, కుడితాడు బాపురావు, తన్నీరు శ్రీనివాస్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ చిర్రా శ్రీనివాస్, దామెర జగదీశ్వర్ గుప్తా, కే. పాండురంగారావు, పద్మనాభరావు, సామ్రాట్ గుప్తా, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవి కుమార్, కో-కన్వీనర్లు ఆర్. శ్రీనివాస్ గౌడ్, సంతోష్ కుమార్, ఎం.రవికుమార్, సుభాష్, రేగటి వెంకన్న, ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నానబాల రామకృష్ణ, అర్వపల్లి నగేష్, మహబూబ్ నగర్ జిల్లా కార్యాధ్యక్షుడు గండీటి నర్సింహా, కార్యదర్శి గోపాల్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మధు, సూర్యాపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాల్వాయి జానయ్య, ముషం హరిప్రసాద్, వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జక్కుల విజయ్ కుమార్, స్వామిదాస్, పాలడుగు సురేందర్, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు దూమర్ల బాస్కర్, రంగారెడ్డి జిల్లా నాయకులు అశోక్ కుమార్ గౌడ్, పర్వతాలు, మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మల్లేశం,గడ్డమీది అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గూడూర్ గ్రామ శివారులోని 'శ్రీ గురు పీఠం'కి రాష్ట్రవ్యాప్తంగా మంచి గుర్తింపు

-ఈ నెల 23, 24 తేదీల్లో నిర్వహించనున్న శ్రీ గురు పీఠం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

-ప్రజల సుభిక్షం, ఆధ్యాత్మిక వికాసమే తమ ప్రధాన లక్ష్యం

-వ్యవస్థాపకులు జి. రమాదేవి - శివకుమార్ గౌడ్

**శివంపేట ,జూన్ 18 (మహాప్రభ):**
మెదక్ జిల్లా శివంపేట మండల పరిధిలోని గూడూరు గ్రామ శివారులో ఏర్పాటు చేసిన శ్రీ గురు పీఠానికి రాష్ట్రవ్యాప్తంగా మంచి గుర్తింపు లభిస్తోందని ట్రస్టు వ్యవస్థాపకులు జి. రమాదేవి -- శివకుమార్ గౌడ్ తెలిపారు. శ్రీ గురు పీఠంలో శ్రీ దత్తాత్రేయ మహాస్వామి, శ్రీ షిరిడి సాయిబాబా ఆలయాలను భక్తి భావంతో నిర్మించినట్లు పేర్కొన్నారు. గత ఏడాది శ్రీ గురు పీఠం స్థాపనకు శ్రీకారం చుట్టగా, అప్పటి నుంచి అనేక మంది పీఠాధిపతులు, వేదాంత పండితులు, ప్రముఖులు, భక్తులు సందర్శించి ఆశీర్వాదాలు అందించారని చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడిన శివకుమార్ గౌడ్, ప్రాంత ప్రజల సుభిక్షం, ఆధ్యాత్మిక వికాసమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పీఠంలో ప్రతిరోజూ ధూప, దీప, నైవేద్యాలతో పాటు వేదపండితుల ద్వారా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ నెల 23, 24 తేదీల్లో నిర్వహించనున్న శ్రీ గురు పీఠం ప్రథమ వార్షికోత్సవ వేడుకలకు హిమాలయ గురువులు, పీఠాధిపతులు, వేదాంత పండితులు, ప్రముఖులు హాజరుకానున్నట్లు వెల్లడించారు. వేడుకలకు వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారని, అందరికీ అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని ట్రస్టు నిర్వాహకులు తెలిపారు.

## రామాయంపేటలో గాయత్రి హోమం తో పాఠశాల ప్రారంభం




**రామాయంపేట జూన్ 18 మహాప్రభ**
రామాయంపేటలోని అశోక్ సింగల్ శిశు మందిర్ పాఠశాలలో నూతన విద్యాసంస్థల ప్రారంభోత్సవాన్ని గాయత్రి హోమం సరస్వతి పూజలతో ఘనంగా నిర్వహించారు. ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు పాఠశాల పోషకులు. విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొని ఉజ్వల భవిష్యత్తు కోసం అనంతరం విద్యార్థులను ఆశీర్వచనలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు కే కవిత మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు సంస్కారం, దేశభక్తి వంటి విలువలను అలవర్చుకోవాలని సూచించారు కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక వాతావరణంలో విజయవంతంగా జరిగింది

## రమేష్ - శారద దంపతుల ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్




**దేవరకొండ జూన్ 18( మహా ప్రభ)**
దేవరకొండ మండలంలోని కట్టకొమ్ము తండా గ్రామ పంచాయతీ పరిధిలోని సభావట్ తండాకు చెందిన సభావట్ రమేష్ -- శారదా దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన గృహంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలలో ఎమ్మెల్యే పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి పేద కుటుంబం సొంత ఇంటి కల నెరవేర్చుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు గృహ నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం గృహ యజమానులను అభినందించి, కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతి -- పాండు నాయక్, ఉప సర్పంచ్ లక్ష్మి -- గోవింద్ నాయక్, వార్డు మెంబర్ సాగర్ నాయక్, మాజీ నాయకుడు శివయ్య, సూర్యతండా సర్పంచ్ కవిత -- లచ్చిరాం, కిన్నెర హరికృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువు వరులను ఆశీర్వదించిన రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్




**దేవరకొండ డివిజన్ జూన్ 18 ( మహాప్రభ )**
కొండమల్లేపల్లి మండలం లోని మంత్రియా తండా చెందిన సీనియర్ నాయకులు రమావత్ శారద-వస్రం నాయక్ ల దంపతుల కుమార్తె మనీషా - సంతోష్ కుమార్ ల వివాహ గురువారంకొండ మల్లెపల్లి లోని జనప్రియ గార్డెన్ లో పాల్గొని ఆశీర్వదించిన బి ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యా నాయక్ ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు

## సంక్షేమ పథకాలే మళ్లీ కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాయి

-రెండోసారి మళ్లీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎం అవుతారు

-జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్



**తూప్రాన్, జూన్18 (మహాప్రభ)**
కాంగ్రెస్ పార్టీని రెండోసారి గెలిపించి మళ్లీ ముఖ్యమంత్రిని రేవంత్ రెడ్డి నిచేస్తారని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ పేర్కొన్నారు గురువారం తూప్రాన్ లో నూతన గృహప్రవేశానికి హాజరైన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ ప్రజలు రాబోయే ఎన్నికల్లో మళ్ళీ కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టి రెండోసారి కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని మళ్లీ రేవంతన్ననే ముఖ్యమంత్రి అవుతాడని జోస్యం చెప్పారు అంతకుముందు తూప్రాన్ కు చెందిన షాడ కోటేశ్వరరావు నూతన గృహప్రవేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు ఆయనను స్థానిక నాయకులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు జైపాల్ నాయక్, చిన్న నాగరాజుగౌడ్ మత్స్యశాఖ చైర్మన్ గడప దేవేందర్, మాజీ కౌన్సిలర్ మామిడి వెంకటేష్, తూప్రాన్ ప్రెస్ క్లబ్ నాయకులు పూర్ణ రాజు గౌడ్, వేణుగోపాల్, గరిగే నర్సింగరావు, ఎండి ఉమర్, జాఫర్ సుబ్బు, షాడ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## వడత్య బిచ్య నాయక్ మృతి బాధాకరం

-దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**దేవరకొండ జూన్ 18 ( మహాప్రభ)**
దేవరకొండ మండలం శేరిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని వడత్య తండాకు చెందిన వడత్య బిచ్య నాయక్ మృతి బాధాకరం అని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం వడత్య తండాలో బిచ్య నాయక్ మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బిచ్య నాయక్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. బిచ్య నాయక్ ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆయన భగవంతుని ప్రార్థించారు.

## జోగ్యకుంట కట్ట మట్టి ని అక్రమంగా త్రవ్విన వ్యక్తిపై చట్టరీత్యా చర్యలు

-తూప్రాన్ ఇరిగేషన్ అధికారుల హామీ



**తూప్రాన్, జూన్ 18. (మహాప్రభ)**
గత కొన్ని రోజులుగా తూప్రాన్ మండలం నర్సంపల్లి గ్రామ శివారులోని జోగ్య కుంట సర్వే నెంబర్ 249 లోని కట్ట మట్టి త్రవ్వి పొలంను చదును చేసుకుంటున్నా కౌలుదారుడు ధరావత్ శీను ను నర్సంపల్లి గ్రామ సర్పంచ్ ధరావత్ భాస్కర్ పాలకవర్గం సభ్యులు అడ్డుకొని పనులను నిలిపివేశారు. అనంతరం ఇరిగేషన్ అధికారులకు సమాచారం అందించగా ఇరిగేషన్ డిఈఈ కరుణ, ఏ ఈ సుధీర్ జోగ్య కుంట కట్ట వద్దకు చేరుకున్నారు. జోగ్యా కుంట పైభాగం లో రఘుపాల్ రెడ్డి యజమాని నాలుగెకరాల పొలంలోకి కౌలుదారుడైన శ్రీను నాయక్ అక్రమంగా కుంటకట్ట మట్టిని త్రవ్వి గుంతలుగా చేసిన ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం త్రవ్విన వ్యక్తిని నిలదీయగా మీకేం అవసరమని నోటి దురుసు ను ఉపయోగించాడు. ఈ క్రమంలో ఇరిగేషన్ అధికారి డిఈఈ కరుణ, ఏ ఈ. సుధీర్, లు చట్టరీత్యా అతనిపై చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం రెవెన్యూ అధికారి ప్రేమ్ కుమార్ చేరుకుని పరిశీలన చేసిన పిదప చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇందులో డి ఈ ఈ కరుణ, ఏ ఐ సుధీర్, వర్క్ ఇన్స్పెక్టర్ కిషన్, లస్కర్స్ నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యాధికారి కిటిపిటి ఎఫ్ శ్రేణులు సన్మానం

-డీఈవో మల్లికార్జున్



**గాంధారి, జూన్18 (మహాప్రభ)**
కామారెడ్డి జిల్లాకు నూతనంగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి, మల్లికార్జున్ ను మర్యాదపూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించిన కామారెడ్డి జిల్లా టిపిటిఎఫ్ శ్రేణులు నూతనంగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి ని ఈరోజు జిల్లా మరియు మండల బాధ్యులందరూ వారిని మర్యాదపూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపి వారిని సన్మానించడం జరిగింది అదేవిధంగా విద్యాశాఖలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ అదేవిధంగా జిల్లాలో కొనసాగుతున్న అక్రమ డిప్టేషన్లపై చర్య తీసుకోవాల్సిందిగా వారిని కోరడం జరిగింది అలానే అన్ని సంఘాలతో కలిపి కోఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేయాలని డీఈవో ని కోరడం జరిగింది. వారు స్పందించి అక్రమ డిప్రెషన్లకు సంబంధించిన వివరాలను ఇవ్వాలని వాటిని తక్షణమే పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు చింతల లింగం, ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షురాలు నళిని దేవి, టి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు నరేందర్, గోపు శ్రీనివాస్, సోలేటి నారాయణ,విజయ శ్రీ, రాజశేఖర్, సునీల్ కుమార్, ఫెడరేషన్ సీనియర్ బాధ్యులు ప్రకాష్,లింగంపేట బాధ్యులు హరీష్,కామారెడ్డి మండల అధ్యక్షులు గ్యార బాబయ్య, ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్, సదాశివ నగర్ మండల అధ్యక్షులు మహమ్మద్ ఇలియాస్, ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్ లు పాల్గొన్నారు.

## సోమారం తాండా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా కేతావత్ రమేష్...



**గాంధారి, జూన్ 18 (మహాప్రభ)**
కామారెడ్డి జిల్లా గాంధారి మండలం సోమారం తాండా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా కేతావత్ రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. గురువారం మండల పార్టీ అధ్యక్షుడు సింగసాని శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ పరమేశ్వర్, మాజీ జెడ్పీటీసీ శంకర్ నాయక్,ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశానుసారంగా నియామకం చేపట్టినట్లు వారు తెలిపారూ నాపై బాధ్యత గా రెండవ సారి గ్రామ పార్టీ అధ్యక్షుడు గా నియమించినందుకు ఎమ్మెల్యేకి, రమేష్, కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్థుల ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.

## అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు డ్రెస్ పంపిణీ



**గాంధారి, జూన్ 18 (మహాప్రభ)**
గాంధారి మండలం చద్మల్ తండాలో అంగన్వాడి కేంద్రంలో సర్పంచ్ దేవి సింగ్, ఉప సర్పంచ్ ప్రవీణ్, వారి చేతుల మీదుగా పిల్లలకు డ్రెస్ పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. పిల్లలే రేపటి పౌరులు అని అన్నారు. పిల్లల తల్లిదండ్రులు, హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ శోభ, కాంగ్రెస్ నాయకులు, టిఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన సేవలందించాలి.

**-నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందించడమే ప్రభుత్వ లక్ష్యం.**
**-పారదర్శక సేవలతో రైతుల విశ్వాసం పొందాలి.**
**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.**



**మెదక్ జిల్లా -18జూన్ (మహాప్రభ )**
రైతులు యూరియా యాప్ ద్వారానే బుక్ చేసుకోవాలని, జిల్లాలో యూరియా కొరత లేదని, ప్రస్తుతం 6300 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో కలదని రైతులు యూరియా విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ గురువారం ఒక ప్రకటన ద్వారా స్పష్టం చేశారు. మెదక్ జిల్లాలో యూరియా సరఫరా విషయంపై కలెక్టర్ మాట్లాడుతూ యూరియా కోసం యాప్ రూపొందించడం జరిగిందని రైతులు ఇంటి వద్ద నుంచే యూరియాను బుక్ చేసుకుని సమయానికి అనుగుణంగా డీలర్స్ దగ్గరకు వెళ్లి అవసరానికి అనుగుణంగా యూరియా తీసుకువచ్చన్నారు. యూరియా కోసం రైతులు భారీ క్యూ లైన్లు కట్టవలసిన అవసరం లేదని ప్రస్తుతం జిల్లాలో ప్రైవేట్ డీలర్స్, మార్క్ ఫెడ్ లో 6,300 మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ స్టార్ట్ కలదనీ ప్రతి మండలంలో రెండు మూడు డీలర్ పాయింట్లు వద్ద యూరియా స్టాక్ అందుబాటులో ఉంచుతున్నాం అని వివరించారు. రైతులు సమన్వయం పాటిస్తూ రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందుబాటులో ఉండేలా రైతు సేవ కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలె సూచించారు. ఐకేపీ రైతు సేవా కేంద్రంలో విక్రయించే ఎరువులు, విత్తనాలు, పురుగుమందులకు సంబంధించిన లైసెన్సులను దుకాణంలో స్పష్టంగా కనిపించే విధంగా భద్రంగా ప్రదర్శించాలని ఆదేశించారు.రైతులు కొనుగోలు చేసే వ్యవసాయ ఇన్‌పుట్‌లపై పూర్తి సమాచారం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.
రైతులకు ఎలాంటి నష్టాలు కలగకుండా నాణ్యమైన విత్తనాలు, ప్రమాణాలకు అనుగుణమైన ఎరువులు, పురుగుమందులను మాత్రమే విక్రయించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.
నకిలీ (లేదా) నాసిరకం ఉత్పత్తులకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, రైతుల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా సేవలు అందించాలన్నారు.
వ్యవసాయ రంగ అభివృద్ధిలో రైతు సేవా కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, రైతులకు నాణ్యమైన సేవలు అందించడం ద్వారా వ్యవసాయ ఉత్పాదకత పెంపునకు తోడ్పడాలని కలెక్టర్ సూచించారు.

## వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్



**దేవరకొండ జూన్ 18 ( మహా ప్రభ )**
కొండమల్లేపల్లి మండలం, ఫకీర్‌పురం గ్రామానికి చెందిన "రావుల వెంకన్న -- ముత్యాలమ్మ" కుమారుడి వివాహ వేడుక చిన్న అడిశర్లపల్లి గ్రామంలోని ధన్వి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించబడింది. ఈ వివాహ వేడుకకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వధూవరులు జీవితాంతం ఆనందంగా, ఆయురారోగ్యాలతో, పరస్పర ప్రేమాభిమానాలతో జీవించాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులను అభినందించి వారి ఆనందంలో భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి , యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ , కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు రామాయంపేటలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సమావేశం



**రామాయంపేట జూన్ 18 మహాప్రభ**
నేడు రామాయంపేటలో ఏర్పాటుచేసిన తెలంగాణ సమావేశం లో , ప్రభుత్వం ఉద్యమ కారులను గుర్తించి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యమంలో పాల్గొన్న వారిని తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలకు తెగించి ఇంటివారిని పిల్లలను సైతం లెక్కచేయకుండా ఉద్యమాలు చేసి కేసులపాలై జైలుకు వెళ్లిన ఉద్యమకారులను తక్షణమే ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని రామాయంపేట ఉమ్మడి మండల ఉద్యమకారులు విజ్ఞప్తి చేశారు ఈట్టి కార్యక్రమంలో రామాయపేట మాజీ ఎంపీపీ గుండా ఎల్లం నిజాంపేట మాజీ ఎంపీపీ సిద్ధ రాములు పోలీస్ దేవేందర్ చిలుక గంగాధర్ భూమా మల్లేశం బసనపల్లి రాజు యాదవ్ మరియు ఉద్యమ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. తదుపరి కార్యచరణ కోసం అందరూ అభిప్రాయాలు తీసుకోవడం జరిగింది అలాగే మరొక తేదీన హాజరు కాని వారు కూడా హాజరై ప్రతి కార్యక్రమాలను ఉద్యమాలను చేసింది ప్రకటిస్తామని పాల్గొన్న ఉద్యమకారులు తెలిపారు

## లాఠీలు, తూటాలు, అరెస్టులకు భయపడేది కాదు బీఆర్ఎస్ పార్టీ.

-పట్టణ పార్టీ కన్వీనర్, కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు.




**మెదక్ జిల్లా -18 జూన్ (మహాప్రభ ).**
మెదక్ పట్టణంలో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు తెల్లవారుజామున 5 గంటల నుంచే ముందస్తుగా అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని పట్టణ పార్టీ కన్వీనర్, కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు విమర్శించారు. ఈ సందర్భంగా మెదక్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి కారణం చెప్పకుండా ఉదయం నుంచే పలువురు బీఆర్ఎస్ నాయకులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారని తెలిపారు. అనంతరం సీఎం నివాసం ముట్టడి చేసే అవకాశముందని భావించి ముందస్తు అరెస్టులు చేసినట్లు పోలీసులు చెప్పారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీకి అరెస్టులు కొత్త కాదని, తెలంగాణ ఉద్యమ సమయంలో ఎన్నో అరెస్టులు, లాఠీచార్జీలు, కేసులు, తూటాలను ఎదుర్కొంటూ ప్రజల కోసం పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. లాఠీలు, తూటాలు, అరెస్టులకు తమ పార్టీ నాయకులు భయపడరని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం, ప్రతిపక్ష నాయకులపై దృష్టి సారించడం సరికాదని విమర్శించారు. అరెస్టులతో బీఆర్ఎస్ నాయకులను భయభ్రాంతులకు గురి చేయలేరని, ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు అయ్యే వరకు ప్రజల పక్షాన పార్టీ పోరాటం కొనసాగుతూనే ఉంటుందని హెచ్చరించారు. అరెస్టయిన వారిలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కోకన్వీనర్ గడ్డమీద. కృష్ణ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు బట్టి ఉదయ్ కుమార్, దీపక్ కుమార్, జుబేర్ అహ్మద్, మాజీ కౌన్సిలర్ మాయ మల్లేశం, నాయకులు ప్రభు రెడ్డి, ఇందాద్ సాయి తదితరులు ఉన్నారు.

## బడిబాటలో భాగంగా సామూహిక అక్షరాభ్యాసం పాఠ్యపుస్తకాల పంపిణీ

- మండల విద్యాధికారి బుచ్చా నాయక్



**శివ్వంపేట, జూన్ 18 ( మహాప్రభ ) :**
శివ్వంపేట మండల పరిధిలో గల తిమ్మపూర్ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం,పాఠ్యపుస్తకాల పంపిణీ జరిగింది .వనమహోత్సవం లో మొక్కలు నాటడం జరిగింది. ఒకటో తరగతి విద్యార్థులకు పుష్ప గుచ్చాలతో స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి బుచ్చా నాయక్ ,గ్రామ స్థానిక సర్పంచ్ , ఊపసర్పంచ్ ,వార్డు మెంబర్లు, కార్యదర్శి , పాఠశాల ప్రదానోపాధ్యాయులు అభిలాష్,పాఠశాల ఊపాధ్యాయులు లావణ్య ,భాగ్యలక్ష్మి ,అన్నపూర్ణ ,అంగన్వాడీ టీచర్లు, ఏపీసి చైర్మన్, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## నేడు రామాయంపేటలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సమావేశం

**రామాయంపేట జూన్ 18 మహాప్రభ**
నేడు రామాయంపేటలో ఏర్పాటుచేసిన తెలంగాణ సమావేశం లో , ప్రభుత్వం ఉద్యమ కారులను గుర్తించి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యమంలో పాల్గొన్న వారిని తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలకు తెగించి ఇంటివారిని పిల్లలను సైతం లెక్కచేయకుండా ఉద్యమాలు చేసి కేసులపాలై జైలుకు వెళ్లిన ఉద్యమకారులను తక్షణమే ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని రామాయంపేట ఉమ్మడి మండల ఉద్యమకారులు విజ్ఞప్తి చేశారు ఈట్టి కార్యక్రమంలో రామాయపేట మాజీ ఎంపీపీ గుండా ఎల్లం నిజాంపేట మాజీ ఎంపీపీ సిద్ధ రాములు పోలీస్ దేవేందర్ చిలుక గంగాధర్ భూమా మల్లేశం బసనపల్లి రాజు యాదవ్ మరియు ఉద్యమ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. తదుపరి కార్యచరణ కోసం అందరూ అభిప్రాయాలు తీసుకోవడం జరిగింది అలాగే మరొక తేదీన హాజరు కాని వారు కూడా హాజరై ప్రతి కార్యక్రమాలను ఉద్యమాలను చేసింది ప్రకటిస్తామని పాల్గొన్న ఉద్యమకారులు తెలిపారు.



# బిజినెస్

## జులై నుంచి కియా
# కార్ల ధరలు పెంపు




డాలర్‌తో పోలిస్తే రూపాయి బలహీనపడటం, ముడిసరకుల ధరలు పెరగడంతో ఆటోమొబైల్ కంపెనీలు ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో, కియా ఇండియా తన కార్ల ధరలను జులై నుంచి 2 శాతం వరకు పెంచుతున్నట్లు ప్రకటించింది. ముడిసరకుల ఖర్చు, నిర్వహణ వ్యయం పెరగడమే దీనికి కారణమని కంపెనీ పేర్కొంది. ఇంటర్నల్ కంబషన్ ఇంజిన్, EV సెగ్మెంట్‌లోని మోడళ్లను బట్టి ఈ ధరల పెంపు ఉంటుందని తెలిపింది.

# వరుసగా ఐదో సెషన్‌లోనూ లాభపడ్డ స్టాక్ మార్కెట్లు..

## సెన్సెక్స్ 254 పాయింట్లు లాభం

భారతీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిశాయి. వరుసగా ఐదో సెషన్‌లోనూ స్టాక్ మార్కెట్లు లాభాలు పొందడం విశేషం. గురువారం బీఎస్‌ఈ సెన్సెక్స్ 254.36 పాయింట్లు (0.33 శాతం) లాభపడి 77,409.98 పాయింట్ల వద్ద ముగిసింది. ఒక దశలో 77.492.33 పాయింట్ల గరిష్టాన్ని తాకింది. ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ కూడా 82.30 పాయింట్లు (0.34 శాతం) లాభపడి 24,168 పాయింట్ల వద్ద ముగిసింది. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్ సెలెక్ట్ ఇండెక్స్ 0.33 శాతం, బీఎస్‌ఈ స్మాల్‌క్యాప్ సెలెక్ట్ ఇండెక్స్ 0.43 శాతం లాభపడ్డాయి.గత ఐదు సెషన్లలో స్టాక్ మార్కెట్లు లాభాల్లోనే ముగిశాయి. ఐదు సెషన్లలో బీఎస్‌ఈ సెన్సెక్స్ 4.8 శాతం, నిఫ్టీ 4.3 శాతం లాభాలు పొందాయి. రూపాయి విలువ బలపడి 16 పైసలు పెరిగింది. డాలర్‌తో 94.32



వద్ద రూపాయి కొనసాగింది. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 2.1 శాతం తగ్గి 77.8 డాలర్ల వద్ద కొనసాగింది. డబ్ల్యూటీఐ క్రూడాయిల్ బ్యారెల్ ధర 76 డాలర్ల దిగువకు చేరింది. గురువారం బ్యాంకింగ్, ఫైనాన్స్ సెక్టార్ షేర్లు లాభపడ్డాయి. సెన్సెక్స్ స్టాక్స్‌లో ఎస్బీఐ 1.64 శాతం, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 1.419 శాతం, యాక్సిస్ బ్యాంక్ 0.67 శాతం, ఐసీఐసీఐ బ్యాంక్ 0.39 శాతం లాభపడ్డాయి. అయితే, ఐటీ స్టాక్స్ ఒత్తిడిని ఎదుర్కొని నష్టాల బాటలో నడిచాయి. ఇన్ఫోసిస్ షేర్లు అత్యధికంగా 2.66 శాతం నష్టపోగా, టెక్ మహీంద్రా షేర్లు 1.07 శాతం, టీసీఎస్ షేర్లు 0.82 శాతం, హెచ్‌సీఎల్ టెక్ షేర్లు 0.41 శాతం నష్టపోయాయి. సెన్సెక్స్ షేర్లలో అత్యధికంగా ఇండిగో సంస్థ ఈ రోజు భారీ లాభాలు పొందింది. ఇండిగో మాతృ సంస్థ ఇంటర్ గ్లోబ్ ఏవియేషన్ సంస్థ 2.73 శాతం లాభపడగా, ట్రెంట్ సంస్థ షేర్లు 2.52 శాతం లాభపడ్డాయి. అమెరికా-ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం కుదరడం, అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గడం, శుక్రవారం నుంచి హోర్ముజ్ జలసంధి పూర్తిగా తెరుచుకోనుండటం వంటివి మార్కెట్లు లాభాలబాటలో నడిచేందుకు కారణమయ్యాయి.

# మళ్లీ తగ్గుతున్న బంగారం, వెండి ధరలు.. తులం ఎంతంటే?

బంగారం కొనే వారికి ఇదొక గుడ్‌న్యూస్ అనే చెప్పాలి. ఎందుకంటే గత కొన్నాళ్లుగా వరుసగా పెరుగుతూ వచ్చిన బంగారం ధరలు మళ్లీ తగ్గుముఖం పట్టాయి. బుధవారంతో పోల్చుకుంటే గురువారం ఉదయం 6గంటల వరకు బంగారం ధరల్లో స్వల్ప మార్పులు కనిపించాయి. ప్రస్తుతం దేశీయ మార్కెట్‌లో 24 క్యారట్ల 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర రూ. 151,090 వద్ద కొనసాగుతుండగా బుధవారం ఈ ధర రూ.1,51,360గా ఉంది. అంటే బుధవారం పోల్చుకుంటే గురువారరి రూ.300 వరకు దిగొచ్చింది. ఇక 22 క్యారట్ల బంగారం ధర చూసుకుంటే దీనిపై కూడా రూ.200పైగా తగ్గి ప్రస్తుతం 10 గ్రాముల ధర రూ.1,38,490 వద్ద స్థిరపడింది. ఇక వెండి కూడా బంగారం బాటలోనే నడుస్తోంది. ప్రస్తుతం దేశీయ మార్కెట్‌లో కేజీ వెండి ధర రూ.2,64,900 వద్ద కొనసాగుతుంది.

ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఇలా..



హైదరాబాద్‌లో గోల్డ్ 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,51,090. 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,38,490 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,74,900గా ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.1,51,090. 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,38,490 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,74,900 ఉంది.

బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,51,090. 22 క్యారెట్ల ధర రూ.1,38,490 ఉంది. వెండి కిలో ధర రూ.2,64,900 లుగా ఉంది.

ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,51,090, 22 క్యారెట్ల ధర రూ.1,38,490 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,64,900 లుగా ఉంది.

ఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,51,240. 22 క్యారెట్ల ధర రూ.1,36,640 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,64,900 ఉంది.

చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.153,050, 22 క్యారెట్ల ధర రూ.1,40,290 ఉంది. వెండి కిలో ధర రూ.2,74,900 ఉంది.

# స్పోర్ట్స్

# భారత హాకీ స్టార్ మన్‌ప్రీత్ సింగ్ సరికొత్త రికార్డు..

## -దిలీప్ టిర్కీ రికార్డు బ్రేక్


భారత హాకీ జట్టు స్టార్ ఆటగాడు మన్‌ప్రీత్ సింగ్ చరిత్ర సృష్టించాడు. దేశం తరఫున అత్యధిక అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన ఆటగాడిగా సరికొత్త రికార్డు నెలకొల్పాడు. నెదర్లాండ్స్‌లోని రోటర్‌డామ్‌లో జర్మనీతో జరిగిన ఎఫ్‌ఐహెచ్ హాకీ ప్రో లీగ్ మ్యాచ్‌లో బరిలోకి దిగడం ద్వారా మన్‌ప్రీత్ తన 413వ మ్యాచ్ పూర్తి చేసుకున్నాడు. ఈ క్రమంలో హాకీ ఇండియా ప్రస్తుత అధ్యక్షుడు దిలీప్ టిర్కీ పేరిట ఉన్న 412 మ్యాచ్‌ల రికార్డును మన్‌ప్రీత్ అధిగమించాడు. ఈ చారిత్రక ఘనతను గుర్తిస్తూ హాకీ ఇండియా.. మన్‌ప్రీత్ సింగ్‌ను అభినందించి, రూ.10 లక్షల నగదు బహుమతిని ప్రకటించింది. పదిహేనేళ్లుగా భారత



హాకీ జట్టుకు మన్‌ప్రీత్ గుండెకాయలా నిలుస్తున్నాడని, ఆయన నిలకడ అసాధారణమని కొనియాడింది. 2011లో 19 ఏళ్ల వయసులో భారత జట్టులోకి అడుగుపెట్టిన మన్‌ప్రీత్, టోక్యో, పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్య పతకాలు సాధించిన జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. ప్రపంచంలోనే అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాళ్ల జాబితాలో మన్‌ప్రీత్ ఐదో స్థానంలో నిలువడం విశేషం. ఈ మైలురాయిపై మన్‌ప్రీత్ సింగ్ స్పందిస్తూ.. 'భారత్ తరఫున ఇన్ని మ్యాచ్‌లు ఆడటం గర్వంగా ఉంది. ఈ విజయాన్ని నా సహచరులకు, కుటుంబసభ్యులకు అంకితం చేస్తున్నా' అన్నాడు. ఒలింపిక్ స్వర్ణం, ప్రపంచ కప్ గెలువాలనేదే తన లక్ష్యమని ఆయన స్పష్టంచేశాడు. హాకీ ఇండియా అధ్యక్షుడు దిలీప్ టిర్కీ మాట్లాడుతూ.. 'మన్‌ప్రీత్ అంకితభావం, నిలకడకు ఈ రికార్డు నిదర్శనం. భవిష్యత్ తరాలకు ఆయన స్ఫూర్తి' అని ప్రశంసించారు. హాకీ ఇండియా సెక్రెరటరీ జనరల్ భోలా నాథ్ సింగ్ కూడా మన్‌ప్రీత్‌ను ప్రశంసించారు.

# ఐపీఎల్‌కు ఎండావాన సెగ..

## 2027 ఎడిషన్‌పై బీసీసీఐ కీలక నిర్ణయం..!



వేసవిలో క్రీడా వినోదం పంచే ఇండియన్ ప్రీమియర్ లీగ్ విషయంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి కీలక నిర్ణయానికి సిద్ధమవుతోంది. ప్రతి సీజన్‌ను మార్చి నెలాఖరులో ప్రారంభించే బీసీసీఐ.. 2027 ఎడిషన్ విషయంలో ముందు చూపుతో వ్యవహరించాలనుకుంటోంది. సీజన్ మధ్యలో మండు టెండలు, అకాల వర్షాలతో తలెత్తుతున్న ఇబ్బందులకు చెక్ పెట్టాలనే ఉద్దేశంతో ఐపీఎల్ 2027ను కాస్త ముందుగానే జరపాలని భావిస్తోంది. ఈ విషయమై ఐపీఎల్ వచ్చే సీజన్ షెడ్యూల్‌పై గురువారం బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా హింట్ ఇచ్చేశాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2027ను ముందుగానే మొదలెట్టాని బీసీసీఐ భావిస్తోంది. సెక్రటరీ దేవజిత్ సైకియా ఇదే అంశంపై మాట్లాడుతూ.. 'ఈ ఏడాది ఐపీఎల్ మార్చి 29(28) వ తేదీన ప్రారంభమైంది. అయితే.. మే రెండో వారం టోర్నీ సమయంలో వర్షాలు పడుతున్నాయి. ముందుస్తు వానల కారణంగా టోర్నీకి అంతరాయం కలుగుతోంది. అలానే ఎండ తీవ్రతకు ఆటగాళ్లు, అభిమానులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని బీసీసీఐ, ఐపీఎల్ కార్యనిర్వాహణ మండలి కీలక ఆలోచన చేస్తోంది. ఐపీఎల్ 2027ను మార్చి నెలాఖరున కాకుండా ముందుగానే జరపాలని భావిస్తున్నాం. మార్చి 10 నుంచి మార్చి 15 మధ్య సీజన్‌ను ఆరంభించే అవకాశముంది' అని దేవజిత్ సైకియా వెల్లడించాడు. అంతేకాదు షెడ్యూల్ ముందుకు జరిపాలని అభిమానుల నుంచి అభ్యర్థనలు వస్తున్నాయి. దాంతో, మే 15 కల్లా టోర్నీని ముగించాలని భావిస్తున్నట్టు బీసీసీఐ కార్యదర్శి పేర్కొన్నాడు. నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల కారణంగా ఐపీఎల్ 19వ సీజన్ కాస్త ఆలస్యమైన విషయం తెలిసిందే.


# లార్డ్స్‌లో టీమిండియాతో టెస్టు.. పకడ్బందీగా ఇంగ్లండ్ స్క్వాడ్..!



మహిళల పొట్టి ప్రపంచకప్ ముగియడమే ఆలస్యం ఇంగ్లండ్, భారత జట్ల మధ్య టెస్టు పోరు మొదలవ్వనుంది. మూడు మ్యాచ్‌ల పొట్టి సిరీస్‌లో భారత జట్టును చిత్తు చేసిన ఆతిథ్య జట్టు.. ఈసారి లార్డ్స్ (హాశీతీంం) మైదానంలో బిగ్ ఫైట్‌కు సిద్ధమవుతోంది. ఇరుజట్ల మధ్య తొలి టెస్టు కోసం గురువారం ఇంగ్లండ్, వేల్స్ క్రికెట్ బోర్డు పటిష్టమైన స్క్వాడ్‌ను ప్రకటించింది. స్వదేశంలో పొట్టి సిరీస్‌లో భారత మహిళల జట్టును 2-0తో ఓడించిన ఇంగ్లండ్ లార్డ్స్ టెస్టులో పకడ్బందీగా బరిలోకి దిగనుంది. ఈ మైదానంలో ఇరుజట్లు తొలిసారి ఎర్ర బంతితో తలపడనున్నాయి. దాంతో, నాట్ సీవర్ బ్రంట్ కెప్టెన్‌గా 15 మందితో కూడిన బృందాన్ని ఇంగ్లండ్ వేల్స్ బోర్డు ప్రకటించింది. జూలై 10 నుంచి జరిగే ఈ మ్యాచ్‌తో ఆల్‌రౌండర్ అలీసే క్యాప్సే, టిల్లీ కార్టిన్ -- కొలేమన్, మాడీ విల్లెర్స్‌లు టెస్టుల్లో అరంగేట్రం చేయనున్నారు. అలానే స్క్వాడ్‌లోని గ్రేస్ పాట్స్, ఎల్లీ త్రెల్‌కెల్డ్‌లు అంతర్జాతీయ క్రికెట్‌లో తొలి మ్యాచ్ ఆడనున్నారు.

**ఇంగ్లండ్ టెస్ట్ స్క్వాడ్ :**
నాట్ సీవర్ బ్రంట్(కెప్టెన్), టమ్మీ బ్యూమంట్, లారెన్ బెల్, మలా బౌచర్, అలీసే క్యాప్సే, టిల్లి కార్టిన్ కొలెమన్, సోఫీ ఎకిల్‌స్టోన్, లారెన్ ఫైలర్, అమీ జోన్స్(వికెట్ కీపర్), హీథర్‌నైట్, ఎమ్మా లాంబ్, గ్రేస్ పాట్స్, ఎల్లె త్రెల్‌కీడ్, మాడీ విల్లెర్స్, ఇస్సీ వాంగ్.

## ఆసియా క్రీడలకు దూరమైన
# టేబుల్ టెన్నిస్ స్టార్..!



ప్రతిష్ఠాత్మక ఆసియా క్రీడల ఆరంభానికి ముందే భారత్‌కు బిగ్ షాక్. పలు పోటీల్లో పతకాలు గెలిచిన టెన్నిస్ క్రీడాకారిణి మనికా బత్రా అనూహ్యంగా 20వ ఆసియా క్రీడలకు దూరమైంది. మహిళల విభాగంలో ఫేవరెట్‌గా మనికా నిర్దేశించిన అర్హత ప్రమాణాలను అందుకోలేదు. దాంతో, భారత టేబుల్ టెన్నిస్ సమాఖ్య ఆమెను స్క్వాడ్ నుంచి తప్పించింది. ఆసియా క్రీడల్లో పతకం కొల్లగొట్టాలనుకున్న మనికా బత్రా ఆశలు ఆవిరయ్యాయి. ఇటీవల కాలంలో దేశవాళీ పోటీలకు డుమ్మా కొట్టడంతో ఫలితంగా ఆమెకు టీటీఎఫ్ఐ ర్యాంకింగ్స్ రాలేదు. కాబట్టి.. ఆసియా క్రీడల స్క్వాడ్ నుంచి మనికను తప్పించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ టోర్నీలో స్వస్తికా ఘోష్‌తో పాటు రిజర్వ్ ప్లేయర్‌గా ఎంపికైంది మనికా. కానీ, ఇప్పుడు అనూహ్యంగా ఆమె టోర్నీకి దూరమైంది. మనిక గైర్హాజరీలో భారత బృందానికి శ్రీజ నాయకత్వం వహించనుంది. జపాన్ వేదికగా 20వ ఆసియా క్రీడలు సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ 4 వరకూ జరుగనున్నాయి.

# ఇండియా స్టోరీ పోస్టర్ విడుదల




బాలీవుడ్ నటులు కాజల్ అగర్వాల్, శ్రేయాస్ తల్పడే ప్రధాన పాత్రల్లో నటిస్తున్న పాన్ ఇండియా సోషియో నేషనల్ డ్రామా 'ది ఇండియా స్టోరీ' ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. జీ స్టూడియోస్ సమర్పణలో ఎంఐజీ ప్రొడక్షన్స్ / స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి చెత్తన్ డీకే దర్శకత్వం వహిస్తుండగా, సాగర్ బి. షిండే కథ, స్క్రీన్‌ప్లే అందించడంతో పాటు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సుమిత్ బగడే, అనితా జాదవ్, వినాయక్ సైదానీ, కల్పేష్ షా, దేవయాని ఖోరటే, ప్రేమ్ జోషి ఈ చిత్రానికి సహ నిర్మాతలుగా ఉన్నారు. దేశంలో తీవ్రమవుతున్న ఆహార కల్తీ, వ్యవసాయంలో రసాయనాలు, పురుగుమందుల మితిమీరిన వాడకం వెనుక ఉన్న కుంభకోణాల చుట్టూ ఈ చిత్ర కథ సాగనుంది. బాంబే హైకోర్టు నేపథ్యంలో గ్రిప్పింగ్ కోర్టు రూమ్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో కాజల్ అగర్వాల్ పవర్‌ఫుల్ లాయర్ పాత్రలో, శ్రేయాస్ తల్పడే ఆందోళనలో ఉన్న తండ్రి పాత్రలో కనిపించనున్నారు. జీ స్టూడియోస్ ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్న 'ది ఇండియా స్టోరీ' 2026 జూలై 24న హిందీ, తమిళం, తెలుగు భాషల్లో గ్రాండ్‌గా థియేటర్లలోకి రానుంది.



చీరలో మెరిసిపోతున్న ఐశ్వర్య రాజేష్

## దేశ విభజన నేపథ్యంలో సన్నీ డియోల్ 'బట్వారా 1947'..

### ఆసక్తికరంగా టీజర్!




బాలీవుడ్ యాక్షన్ స్టార్ సన్నీ డియోల్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ హిస్టారికల్ డ్రామా 'బట్వారా 1947' (దీఫ్ఝుతీఝ 1947) నుంచి క్రేజీ అప్‌డేట్ వచ్చింది. తాజాగా ఈ సినిమా నుంచి టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. దేశ విభజన నాటి భయానక పరిస్థితులు, ద్వేషం మధ్య ఒక వ్యక్తి చూపించిన అసాధారణ ధైర్యం నేపథ్యంలో సాగే భావోద్వేగభరిత చిత్రంగా ఈ చిత్రం రాబోతున్నట్లు టీజర్‌ను చూస్తే అర్థమవుతుంది. ఇక ఈ చిత్రాన్ని స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా 2026, ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది.గతంలో 'ఘాయల్', 'దామిని', 'ఘాతక్' వంటి ఇండస్ట్రీ హిట్లను అందించిన స్టార్ డైరెక్టర్ రాజ్‌కుమార్ సంతోషి, సన్నీ డియోల్ కాంబినేషన్‌లో చాలా ఏళ్ల తర్వాత వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను మిస్టర్ పర్ఫెక్ట్ ఆమిర్ ఖాన్ తన 'ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్' బ్యానర్‌పై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుండటం విశేషం. ఈ చిత్రంలో సన్నీ డియోల్ సరసన సీనియర్ స్టార్ హీరోయిన్ ప్రీతి జింతా నటిస్తుండగా, శబానా అజ్మీ, అలీ ఫజల్, కరణ్ డియోల్, కనికా కపూర్, సర్గమ్ సింగ్, ఖుషీ హజారే కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆస్కార్ గ్రహీత ఎ.ఆర్. రెహమాన్ ఈ చిత్రానికి అద్భుతమైన సంగీతాన్ని అందిస్తున్నారు.



## 'మైసా'లో నక్సలైట్‌గా?

అగ్ర కథానాయిక రష్మిక మందన్న నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'మైసా' నిర్మాణం నుంచే ప్రేక్షకుల్లో ఆసక్తినిరేకెత్తిస్తున్నది. ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాల్లో రష్మిక ఫెరోషియస్ లుక్స్‌తో సర్‌ప్రైజ్ చేసింది. ఈ సినిమాలో ఆమె గోండు తెగకు చెందిన గిరిజన మహిళ పాత్రను పోషిస్తున్నది. కెరీర్‌లో తొలిసారి ఫుల్‌లెంగ్త్ యాక్షన్ రోల్‌చేస్తుండటంతో ఈ సినిమా విషయంలో రష్మిక మందన్న ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నది.తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రంలో ఆమె నక్సలైట్ పాత్రలో కనిపించనుందని తెలిసింది. వ్యవస్థపై ధిక్కార స్వరం వినిపించే ధీరోదాత్తురాలైన గిరిజన మహిళగా ఆమె పాత్ర అత్యంత శక్తివంతంగా సాగుతుందని చెబుతున్నారు. అయితే ఆమె పాత్ర తాలూకు అసలైన వివరాలు తెలియాలంటే చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే. రవీంద్ర పుల్లె దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. పాన్ ఇండియా రిలీజ్ కానుంది.

## అనిల్ రావిపూడి మరో మల్టీస్టారర్ ప్రాజెక్ట్

### వెంకటేశ్, కళ్యాణ్ రామ్ మూవీకి శ్రీకారం



టాలీవుడ్‌లో మరో భారీ మల్టీస్టారర్ చిత్రానికి తెరలేచింది. సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్ హీరోలుగా తెరకెక్కబోతున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్ పూజా కార్యక్రమాలు హైదరాబాద్‌లో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకకు దిగ్గజ దర్శకుడు రాఘవేంద్రరావుతో పాటు ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ తదితరులు విచ్చేసి క్లాప్ కొట్టారు. ఇక ఈ సినిమాలో నటించబోయే కథానాయికలకు సంబంధించిన అధికారిక ప్రకటన కూడా వచ్చేసింది. ఈ హిలేరియస్ ఎంటర్‌టైనర్‌లో వెంకీ మామకు జోడీగా నేషనల్ అవార్డ్ విన్నర్ కీర్తి సురేష్ నటిస్తోండగా.. నందమూరి హీరో కళ్యాణ్ రామ్ సరసన టాలెంటెడ్ బ్యూటీ కృతి శెట్టి సందడి చేయనుంది. అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు నేషనల్ అవార్డ్ గ్రహీత జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తుండగా.. సాహు గారపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సురేష్ ప్రొడక్షన్స్ మరియు జీ స్టూడియోస్ సంయుక్తంగా ఈ ప్రాజెక్ట్‌లో భాగస్వామ్యం వహిస్తున్నాయి. అనిల్ రావిపూడికి బాగా కలిసివచ్చిన సంక్రాంతి సీజన్‌నే ఈ సినిమాకు కూడా లాక్ చేశారు. 2027 సంక్రాంతి కానుకగా ఈ అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. దగ్గుబాటి మరియు నందమూరి వంశాల హీరోలు కలిసి నటిస్తుండటంతో, అనిల్ రావిపూడి మార్క్ కామెడీ అండ్ యాక్షన్ ఎంటర్‌టైన్‌మెంట్‌పై అటు అభిమానుల్లో, ఇటు సాధారణ ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. త్వరలోనే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.

## లంకా దహనం సీత చేస్తే..



అలియాభట్, శార్వరి వాఘ్ ప్రధాన పాత్రల్లో నటించిన ఫిమేల్ ఓరియెంటెడ్ స్పైథ్రిల్లర్ 'ఆల్ఫా' సినిమా ట్రైలర్‌ను బుధవారం విడుదల చేశారు. యశ్‌రాజ్ ఫిల్మ్ స్పై యూనివర్స్‌లో భాగంగా ఈ సినిమా రానుంది. ఇందులో అలియాభట్ గూఢచారి పాత్రలో కనిపించనుంది. దేశానికి వ్యతిరేకంగా 'ఆల్ఫా' పేరుతో ప్రతినాయకుడు నడిపే మిషన్‌ను అడ్డుకోవడమే లక్ష్యంగా అలియాభట్ బృందం చేసిన సాహసాలు ఏమిటన్నదే ఈ సినిమా ఇతివృత్తం.హై ఇంటెన్సిటీ యాక్షన్‌తో ట్రైలర్ ఆద్యంతం థ్రిల్‌ని పంచింది. బాబీడియోల్ క్రూరుడైన విలన్ పాత్రలో కనిపించాడు. 'సీత లంకాదహనం చేస్తే ఎలా ఉంటుందో చూడాలనుకుంటున్నారా' అంటూ అలియాభట్ చెప్పిన డైలాగ్ ట్రైలర్‌లో హైలైట్‌గా నిలిచింది. ఆదిత్యచోప్రా నిర్మాణంలో శివ్ రవాలీ దర్శకత్వం వహించిన ఈ సినిమా జూలై 3న ప్రేక్షకుల ముందుకురానుంది.

Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com